కర్నూలు | నంద్యాల
వార్త
3 అక్టోబర్ , 2024 గురువారం పేజీలు 4

# మహాత్మగాంధీ మార్గం ఆచరణీయం : మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

**కర్నూలు విద్య, అక్టోబర్ 2, ప్రభాతవార్త:**
అంహిసే ఆయుధంగా స్వాతంత్ర్య పోరాటం చేసిన మహాత్మగాంధీ మార్గం ప్రతి ఒక్కరు ఆచరించదగినదని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక మౌర్య ఇన్ నందు తన కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా రచయిత సినీ దర్శకుడు మోటకట్ల సుబ్బారెడ్డి రచించిన "మహాత్మగాంధీ మళ్లిపుడితే " అనే నాటక పుస్తకాన్ని ఆయన అవిష్కరించారు. మహాత్మగాంధీ చూపించిన మార్గం ప్రతిఒక్కరు ఆచరించదగ్గది అయినప్పటికి ఇప్పటి తరం వారు ఎవరు ఆచరించట్లేదన్నారు. అహింస ఆయుధంగా ప్రపంచం లో ఏవరు పోరాటాలుచేయలేదని ఒక గాంధీ మహాత్ముడు మాత్రమే అహింసను ఆయుధంగా చేసుకొని స్వాతంత్ర్య



పోరాటం సాగించిన వ్యక్తి అని టీజీ కొనియాడారు. రచయిత మోటకట్లసుబ్బారెడ్డి, మాజీ డిప్యూటి మేయర్ మురళీధర్‌గౌడ్, టీజీవి ట్రెడ్ యూనియన్ నాయకులు బాలయ్య, శేషగిరి శెట్టి, పాల్ రాజు, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

# చిరుతపులి.. దాడి..!

**- రెండు గేదెదూడలు మృతి.. భయాందోళనలో.. గ్రామస్తులు**

**పెద్దకడుబూరు, అక్టోబరు 2, ప్రభాతవార్త**



మండల పరిధిలోని హనుమాపురం గ్రామశివారులో చింతమాను రాళ్ల గుట్టలో సంచరిస్తున్న చిరుతపులి గేదెదూడలపై దాడి చేసి రెండు గేదెదూడలను అక్కడికక్కడే చంపే సింది. దీంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన గొల్ల పాలు యల్లప్ప గ్రామ శివారులో ఉన్న తన పొలంలో గేదెలను ఉంచు కుని పోషిస్తుండగా రాత్రివే లలో బుధవారం తెల్లవారు జామున కొండగుట్టలో ఉన్న చిరుతపులి యల్లప్ప గేదెదూడలపై దాడి చేసి చంపేసిందని గ్రామస్తులు తెలిపారు. ఉదయం చూసేసరికి గేదెదూడలు మృతిచెందడం చూసి రైతు బోరున విలపించాడు. సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు గేదెదూడ లను చూడడానికి పరుగులు తీశారు. చిరుతపులి ఎక్కడ ఎవరి పొలంలో పడి వస్తుందోనని గ్రామ రైతులు బెంబేలెత్తుతు న్నారు. తమ గ్రామ కొండల్లో ఉన్న చిరుతపులులను బంధించి తమ పశువులు,గొర్రెలను కాపాడాలని ఫారెస్ట్ అధికారులకు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. గతంలో కూడా రెండు,మూడు పర్యాయాలు పొలాల్లో చిరుతలు సంచరిస్తున్నట్లు రైతులకు కనపడ్డాయని ఒకసారి నలంద కాలేజ్ దగ్గర చిరుతపులి రోడ్డు దాటుతుండగా ప్రమాదంలో మృతిచెందిందని గ్రామస్తులు గుర్తు చేశారు. ఈ చిరుత పులుల వల్ల తమకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని గ్రామస్తులు వాపోయారు. ఇప్పటికైనా జిల్లా ఫారెస్ట్ అధికారులు స్పందించి చిరుతపులుల జాడను గుర్తించి బంధించాలని కోరారు.

# స్వచ్ఛత ప్రతి ఒక్కరి.. బాధ్యత..!

**- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్**





**కర్నూలు మున్సిపల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త:**
వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల స్వచ్ఛత ప్రతిఒక్కరి జీవన విధానం కావాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొనా న్నరు. బుధవారం గార్గేయపురం డంపింగ్‌యార్డు ఎంఆర్‌ఎఫ్ (మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ) ప్లాంట్ నిర్మాణానికి మ ంత్రి, జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా, ఎంపీ బస్తిపాటి నాగరాజు, మేయర్ బి వై రామయ్య, ఎమ్మెల్యేలు గౌరుచరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి, కమిషనర్ ఎస్ రవీంద్రబాబులు శంకుస్థాపన చేశారు. గత నెల 17 నుంచి స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు నిర్వహించి నగరపాలక సంస్థ చివరిరోజు గాంధీ జయంతి నాడు స్వచ్ఛత భారత్ దివస్ 2024 కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. అందులో భాగంగా రూ.9.88 కోట్లతో స్వచ్ఛ్ భారత్ మిషన్2.0, స్వచ్ఛ ఆంధ్ర కారొ ్రేషన్ నిధులతో ఎం ఆర్ ఎఫ్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామ న్నారు. 5 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ ప్లాంట్ రానున్న ఆరు నెలల్లో పూర్తి కానుంది. వీటిల్ల ప్లాస్టిక్ రీసైక్లింగ్‌చేయడం, ఇతర జడ వ్యర్థాలతో భవన రహదారుల నిర్మాణాలకు ఉపయోగించడం వంటివి చేయవచ్చని మంత్రి అక్టోబర్ 2 అనగానే కర్నూలుకు వరద వచ్చిన సంగతి గుర్తుకు వస్తుంది. దానిని గుర్తుచేసుకుంటే ప్రకృతి విపత్తులు ఎంత భయంకరంగా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. అందుకే పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందనా న్నరు. రానున్న రోజుల్లో గార్గేయపురం డంప్‌యార్డు పరిసరాల ప్రజలు ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా మంచి వాతావరణం నివాసాలు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ గాంధీ జయంతి పురస్కరించుకొని గార్గేయపురం వద్దఉన్నటువంటి డంప్‌యార్డులో తడిచెత్త పొడిచెత్తను వేరుచేసి రీసైక్లింగ్ చేయడానికి సాయి పావని కన్సల్టెషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ద్వారా ఎంఆర్‌ఎఫ్ యూనిట్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తున్నా మన్నారు. పరిసర ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి హాని కలుగకుండా ఉండట కొరకే ఈకార్య క్రమాన్ని చేపట్టామని ఎంపీ అన్నారు. జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా గత 15 రోజులుగా స్వచ్ఛత హి సేవా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించుకున్నామని మొదటి రోజున జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, జిల్లాలోని మానవహారం కార్యక్రమాలు జిల్లాలోని అన్ని కార్యాలయాలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు జిల్లాలో ప్రతి గ్రామాల్లో మురుగుకాల్వలను శుభ్రం చేయడం సాల్విడ్‌వేస్ట్‌ను తొలగించడం వంటి కార్యక్రమాలు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీలలో గత 15 రోజుల నుండి నిర్వహించడం జరిగిందని దాదాపు 5 వేల ఈవెంట్స్‌ను పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ తదితర శాఖలు స్వచ్ఛంద సంస్థల వారు ప్రజల సహకారంతో నిర్వహించకున్నామ న్నారు. ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా వారి ఆశయాలకు అనుగుణంగా మనదేశ ప్రధాని నరేంద్రమోడీ చేపట్టిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరుకు నిర్వహించుకునా న్నమ నా న్నరు. ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ కర్నూలు నగరంలో చెత్తా చేదారాలను గార్గేయపురం పరిధిలోని డంపుయార్డుకు తరలించడం జరుగుతుంది వీటిని శ్రీసాయి ఏజెన్సీ ద్వారా ఇక్కడ తడిపొడి,చెత్తను వేరుచేసి ఈమెటీరియల్ రికవరీ ఫెసిలిటి యూనిట్ ద్వారా వేరుచేయడం తద్వారా వచ్చిన ఎరువును పొలాల్లో వినియోగించు కోవచ్చని ఆయన అన్నారు. మేయర్ మాట్లాడుతూ 15 రోజులుగా స్వచ్ఛత హి సేవాలో భాగంగా నగరపాలక వివిధ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. పర్యావరణ పరిరక్షణకు కాలుష్య నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఎంఆర్‌ఎఫ్ ప్లాంట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈకార్య క్రమంలో ఆర్డీఓ శేషిరెడ్డి, తహశీల్దార్ రమేష్ బాబు, డిప్యూటి మేయర్ సిద్దారెడ్డి రేణుకా, కార్పొరేటర్ ఎం విక్రమసింహారెడ్డి, పరమేష్, రమణమ్మ, జకియా అన్సారీ, ఆరోగ్యధికారి డా.వి విశ్వేశ్వర్‌రెడ్డి, ఎస్ఈ జి రాజశేఖర్, ఎంఈ సత్యనారాయణ, డిఈఈ నరేష్, ఎఈ దినేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మగాంధీ ఎందరికో స్పూర్తి

**- ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి**

**ఆదోని, అక్టోబరు 2, ప్రభాతవార్త**
మహాత్మగాంధీ ఎందరికో స్పూర్తిదాయకమని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి అన్నారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదోని మున్సిపల్ నెహ్రూ పీస్ పార్క్ నందు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతిపిత మహాత్మగాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తున్నానని అహింస మార్గంలో ఉద్యమించి బానిస సంకెళ్ల తెంచి బ్రిటీష్ పాలకుల నుంచి దేశానికి విముక్తి కలిగించిన మహాత్ముడి బోధనలు నేటికీ అనుసరణీయమన్నారు. ఆత్మాభిమానం, ఆత్మగౌరవం వేరెవరో పరిరక్షించరు..మనకు మనమే వాటిని కాపాడుకోవాలని ఆయన చెప్పిన మాటలు స్పూర్తిదాయకమన్నారు. జాతిపిత చూపిన బాటను అనుసరిస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళ్లడమే మన ముందున్న కర్తవ్యమని మార్గదర్శనం చేశారన్నారు.



## నవరాత్రులు..

# నవ విధ.. శక్తి స్వరూపాలు..!

- తొమ్మిది రూపాల్లో అమ్మవారి దర్శనం..
- నేటి నుంచి అమ్మవారి శరన్నవరాత్రులు.
- పదవ రోజే విజయదశమి(దసరా)..



**కోసిగి, అక్టోబరు 2, ప్రభాతవార్త :**
"సర్వరోగోపశమనం సర్వపద్రవ నాశనం.. శాన్తిదం సర్వారిష్టానాం నవరాత్రి వ్రతం శుభమ్"..సర్వ రోగములను, సర్వ ఉపద్రవములను పోగొట్టి, సర్వారిష్టాల్ని పారద్రోలి సుఖశాంతుల్ని కటాక్షించేది నవరాత్రి వ్రతం అని పేర్కొన్నది స్కంద పురాణం.."నవరాత్రి, అంటే తొమ్మిది రాత్రులు..దుర్గాదేవిని ఆమె తొమ్మిది రూపాలలో సృష్టి స్థితి లయల అంశాలు ప్రముఖ పాత్ర వహించి ఒక ముఖ్యమైన పండుగగారూపొందింది.. ఇది చెడుపై మంచి సాధించిన విజ యాన్ని సూచిస్తుంది..ఇది ఆత్మ పరిశీలన దైవిక ప్రక్రియ.. ఈ తొమ్మిది రాత్రులు మన అంతర్గతప్రయాణాన్ని లోతుగా చేయడానికి మనస్సు శరీరం ఆత్మను నిర్వికరణ చేయడానికి మనలోని స్వాభావిక దైవిక శక్తిని మేల్కొల్పడానికి దోహదమవు తాయి.. నవరాత్రి అనేది లోపల ఉన్న దైవిక శక్తిని గుర్తు చేస్తుంది.. భౌతిక కోరికలను అధిగమించడానికి మన మనస్సు నియంత్రణకు శుద్ధోదకంలాంటింది..ఇది అధికారి కంగా శీతాకాలపు ప్రారంభాన్ని చంద్రమాన పంచాంగం ప్రకారం నిర్ణయమవుతుంది".."విజయదశమికి ముందు వచ్చే 9 రోజులను దేవి శరన్నవరాత్రులుగా పూజిస్తారు.. ఈ తొమ్మిది రోజులు పాటు మాంసా హారం, మద్యపానానికి దూరంగా ఉంటూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుస్తారు.. విజయానికి చిహ్నంగా విజయదశమిని పదో రోజు పండుగ వాతావరణంలో జరుపుకుంటారు.. గురువారం నుండి దేవీ నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభమవుతాయి.. అసలు నవరాత్రులు అంటే ఏమిటీ.. నవదుర్గలు ఎవరు.. వారి మహిమలు, విశిష్టతలు గురించి తెలుసుకోవడము ఉత్తమం"..

**నవదుర్గలు.. విశిష్టత:**
ప్రకృతి స్వరూపాలనన్నింటిని జీవుడు తన మనసులో లయం చేసి ఒకే ఒక చైతన్య పరతత్త్వ శక్తియందు నిలిపితే జన్మ సాఫల్యాన్ని పొందుతాడు.. తనలో ఉండే ఆ చైతన్య శక్తి సర్వ జీవులయందు ఉంటుందనే సత్యాన్ని గుర్తించి, చైతన్యాద్వైత శక్తిని అర్థం చేసుకుంటే దివ్యానుభూతిని పొందుతాడు..నవ అంటే తొమ్మిదని, లేక కొత్త అని సామాన్యార్థాలు ఉన్నాయి.. కానీ నవ అంటే ఇక్కడ పరమేశ్వరుడని, రాత్రి అంటే పరమేశ్వరీ అని నిర్ణయ సింధువు తెలుపుతోంది.. కనుక నవరాత్రి వ్రతమంటే పార్వతీ పరమేశ్వరుల, శివశక్తుల, ప్రకృతీ పురుషుల ఆరాధన లేక వ్రతం, పూజా అని అర్థం.. నవరాత్రి వ్రతమంటే తొమ్మిది రాత్రులు చేయ వ్రతమని చెబుతారు.. పరమాత్మ నవ స్వరూపుడు.. శబ్దరూపమైన వేదం ప్రకృష్టమైన నవ్య స్వరూపం.. అదే ప్రణవ స్వరూపం.. నవో నవో భవతి జాయ మాన: పరమాత్మ నిత్య నూతనుడు.. అందరి చేత స్తోత్రింపబడుచున్న వాడు..శివ శక్తులకు బేధం లేదు.. అందుకే జగన్మాతకు శివా అనే నామం కూడా ఉంది.. అదే శివకామిని..జగజ్జనని రాత్రి రూపిణి.. పరమేశ్వరుడు పగలు, జగన్మాత ఆరాధనే రాత్రి వ్రతం.. రాత్రి దేవియే మహాకాళి.. మహాలక్ష్మి, మహా సరస్వతి వంటి రూప నామాలతో పూజింపబడుతోంది.. అందుకే మాతకు కాళరాత్రి అని పేరు.. నవ అహోరాత్రి దీక్షగా రాత్రి, పగలు తొమ్మిది రోజుల చేస్తారు.. రాత్రి శబ్దస్య తిథి వాచకత్వాత్ అనే దాన్ని బట్టి రాత్రి అనగా తిథి అని అర్థం తీసుకొని తొమ్మిది తిథులు అనగా పాడ్యమి మొదలు నవమి వరకు శ్రీదేవికి పూజలు చేస్తారు..

# కరప్షన్ కింగ్.. వచ్చేస్తున్నాడు..!

- బఫర్ జోన్‌లో అడ్డగోలుగా అనుమతులు మంజూరు..!
- నాడు కాసుల కోసం మ్యాప్‌లనే మార్చేసిన వైనం
- నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు
- కూల్చమంటే..కాసులు వసూల్ చేసుకొని వెళ్లిపోయాడా..!?
- కన్నెతి "కూడ" చూడని అధికారులు

**"నిర్మాణాలకు అడ్డగోలు వసూళ్లకు ఆ విభాగం పెట్టని కోట..అధికారిక అనుమతులున్నా.. మోకాలడ్డటం.. అనధికారిక నిర్మాణాలకు అనుమతులివ్వడం ఆ అధికారికి వెన్నతో పెట్టిన విద్య. కూల్చివేతకు దూరంగా.. కరెన్సీ కట్టలకు దగ్గరగా వ్యవహరించాడు ఆ అధికారి.పట్టణ ప్రణాళిక విభాగం పురపాలక సంస్థకు గుండెలాంటిది.అక్రమ నిర్మాణాలకు సమస్యలు సృష్టించడం ఈ విభాగం ప్రత్యేకత..పట్టణంలో అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోయింది అనడానికి గత కొద్ది రోజుల క్రితం మునిసిపల్ కమిషనర్ ఓ పత్రికలో ప్రకటన చూస్తే అర్థం చేసుకోవచ్చు.**



**ఎమ్మిగనూరు క్రైం, అక్టోబర్ 01 ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు పురపాలక నుంచి బదిలీపై వెళ్లి (కూడ) అక్కడ నుంచి ఎమ్మిగనూరులో అక్రమ నిర్మాణాలు (కూడ)..లక్షల్లో ముడుపులు ముట్టచెబితే అక్రమం (కూడ) సక్రమమేనని ధృవికరించినట్లు ఆరోపణలు వినిపిస్తు న్నాయి. బఫర్ జోన్‌ని మాస్టర్ ప్లాన్ మార్చేసి అక్కడ భహుళ అంతస్తుల భవనానికి ఎలాంటి అనుమతులు లేకున్నా వారితో భారీ మొత్తంలో వసూల్ చేసుకున్న కరప్షన్ కింగ్..మళ్లి ఎమ్మిగనూరు పురపాలక శాఖకు తిరిగి వచ్చేస్తున్నట్లు సమాచారం. కర్నూల జిల్లాలో కూడ విధులు నిర్వహించే సమయంలోఅవినీతికి పాల్పడి కోట్లల్లో దండుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయి.ఏసిబి అధికారులు ఇలాంటి అధికారిపై ప్రత్యేక నిఘా ఉంచాల్సిన భాద్యత ఎంతైనా ఉందని పట్టణ ప్రజలు కోరుతున్నారు."

**- బఫర్ జోన్ ..మ్యాప్‌నే మార్చేశాడా..?**
చెరువులు, కుంటలు, నాళాలు, వాగులు, వంకలు ఇతరత్రా నీటి వనరుల ప్రాంతాల్లో వాటి సామర్థం దెబ్బతినకుండా ఉండేందుకు, పరిరక్షించాలనే లక్ష్యంతో ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన బఫర్ జోన్ నిబంధనలు ఎమ్మిగనూరులో తుంగలో తోక్కబడ్డాయి. బఫర్ జోన్ నిబంధనలు అమలు చేసి చెరువులు, వాటి సామర్థ్యం దెబ్బతినకుండా కాపాడాల్సిన అధికారులు కంచే చేను మేసిన చందంగా రియల్ ఎస్టేట్ మాఫియా నుంచి అందినకాడికి భారీ స్థాయిలో ముడుపులు పుచ్చుకొని అడ్డగోలుగా ఎన్‌ఓసిలు జారీ చేయడంతో ఎమ్మిగనూరు పట్టణంలో బఫర్ జోన్‌లో అక్రమ కట్టడాలు భవిష్యత్‌లో ప్రమాదం పొంచి ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఎమ్మిగనూరు పట్టణ శివారులో బఫర్ జోన్‌లో భారీ ఎత్తున అక్రమ కట్టడాలు నిర్మించారు. అయితే ఈ కట్టడాలు వెనుక కొంతమంది గత ప్రభుత్వ రాజకీయ చోటా నాయకుల అండదండలు మెండుగా ఉన్నట్లు సమాచారం. బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేపట్టకూడదని నిబంధనలు ఉన్నప్పటికి జిల్లా అధికారులకు బదిలీపై వెళ్లిన టోపి (రాజా) మసిపూసి మారేడు కాయ చేసినట్లు గత రెండు సంవత్సరాల క్రితం..

2లో

# గాందీజీ అశయాలు కూటమి ప్రభుత్వం వల్లనే సాద్యం

**: అహింసా.. మార్గంద్వారానే ఏదైన సాదించవచ్చు : రాష్ట్ర న్యాయ శాఖ మంత్రియన్‌యండి ఫరూక్**

**నంద్యాల, అక్టోబరు 2,ప్రభాతవార్తప్రతినిధి**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే మహాత్మాగాందీజీ అశయాలు సాద్యము అవుతున్నాయని రాష్ట్ర న్యాయ శాఖ మంత్రియన్‌యండి ఫరూక్ అన్నారు. గాందీజీ జయంతిని పురస్కరించుకుని స్థానిక గాందీ సెంటరలో అయన వి గ్రహానికి పూలమాల వేసి నివాల్లుఅర్పించారు. ఈయన వెంటనే కలెక్టరు, రాజపకుమారి, ఎమ్మెల్సీ ఇసాకుబాషా,మన్సుపల్ చైర్మన్ మాబుమున్నీసా,వైస్ చైర్మన్ గంటిశెట్టి శ్రీదర్,కౌన్సిలరు శ్యాంసుందర్‌లాల్‌లు ఉన్నారు. ఈ సందర్బముగా మంత్రి మాట్లాడుతూ అహింసా, మార్గం ద్వారనే ఏదైన సాదించవచ్చుఅన్నారు. అలాగే నాటి లాల్‌బహుదూర్ శాస్త్రి నీతి నిజాయితీలకు నిలువు టద్దమని మంత్రి అన్నారు. అందుకు వారి అశయానలు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వతోనే సాద్యమనా న్నరు. వారి కళలు కన్న అశయాలను కూటమి ప్రభుత్వం అచరణలో పెట్టుతున్నదన్నారు. అహింస ద్వారనే గాందీజీ బారత దేశాన్నికి స్వాతంత్రము సాదించారన్నారు.సత్యం, అహింసా, అనే అయుదాన్ని ప్రపంచానికి పరిచయం చేశారన్నారు. యుద్దాలు, దండయాత్రలతో కొట్టుక చస్తున్న ప్రపంచం అంతా కూడా నేడు గాందీ మారా ్గన్ని అనుచరిస్తూ శాంతియుతంగా చర్చల ద్వారా సమస్యలను పరిస్కరించుకుంటున్నారని



చెప్పారు. అందుకే ఐక్యరాజ్య సమితి గాందీ పుట్టిరోజు అయిన అక్పోటరు 2వ తేదిని ప్రపంచ అహింసా దినోత్సవముగా ప్రకటించిందని ఇది బారతీయలు అందరూ గరింవనించదగిన విషయం గాందీ జయంతి సందర్బముగా ప్రతి ఒక్కరు గాందీ చూపిన అమింసా మార్గంలో పయనించడమే అయనకు నిజమైన నివాళి అర్పించడము గ్రామ స్వరాజ్యం కావాలిని గాందీ కళలు కన్నారు అయితే దానిని గత వైసిపి ప్రభుత్వం నీరుగార్చిందన్నారు. స్థానిక సంస్థల నిదులు దారి మళ్లించి వాటిని నిర్వీయం చేసిందన్నారు.ఇటీవల అదికారములోకి వచ్చి కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిదులు ఇచ్చి గ్రామాల్లో అబివృది కార్యక్రమాలకు శ్రీకరాము చుట్టి గాందీజీ అశయాలను అచరణలో పెడుతుందన్నారు. నీతి నిజాయితీకి నిలువుటద్దం లాల్ బహుదూర్ శాస్త్రి అన్నారు. బారత దేశ దివంగత ప్రదానమంత్రి స్వర్గీయ లాల బహుదూర్ శాస్త్రి జయంతి సందర్బముగా అయన దేశానికి చేసిన సేవకుఒక్క సారి గుర్తు చేసుకోవల్సిన అవసరము ఉందన్నారు. శాస్త్రి నీతి నిజాయితీ నిరాడంబరానిక నిలువుటద్దం లాంటి వాడన్నారు. అక్టోబర్ 2వ తేదిన బారతీయులకు పవిత్రమయిన రోజు ఈసందర్మంగా వారి ఇరువురికి నివాళ్లు అర్పిస్తూ వారు చూపిన బాటలో పయనిద్దామన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**చాగలమర్రి, అక్టోబర్ 2, ప్రభాతవార్త:**
కడప జిల్లా జమ్ములమడుగు మండలం దేవగుడి మరియు చౌడూరు గ్రామాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు మైలవరం వద్ద గల పెన్నా నది నుండి అక్రమంగా ఎటువంటి అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా చాగలమర్రి చుట్టుప్రక్కల ప్రాంతాలకు బుధవారం తరలిస్తుండగా కులూరు రస్తా వద్దా మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చెయ్యడం జరిగిందని ఎస్సై రమేష్‌రెడ్డి తెలిపారు.



# సైబర్ నేరాగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి: యస్‌పి

**నంద్యాల, అక్టోబర్ 2,ప్రభాతవార్తప్రతినిధి**
పండుగ సందార్భాలను పట్టుకుని దసరా దీపావలి అంటు ప్రత్యేకమైన ఫ్రీ గిప్టు మోసము చేసే అవకాశము ఉందని అలాంటి సైబర్ నేరాగాల్ల వల పడి మోస పోవద్దని జిల్లా యస్ పి అదిరాజ్ సింగ్ రాణా సూచి ంచారు.టెక్నాలజీ రంగంలో ప్రస్తుతం ప్రపంచం దూసుకుపోతున్న సందర్బములో దీన్ని అదునుగా తీసుకుని సైబర్ నేరాగాళ్ల ప్రజలను మోసము చేసేందుకు యత్నిస్తున్నారని చెప్పారు. కావున ప్రజల సైబర్ మోసాలపై అప్రమత్త ముగా ఉండాలన్నారు. పండుగల సందర్బముగా ఫ్రీగిప్టు అంటు మోసాలు చేసే అవకాశము ఉందన్నారు కాబట్టి వాటికి అశపడి అకర్శితులైతే సైబర్ నేరాగాళ్ల చేతిలో పడి నిలువు దోపిడికి గురయ్యే అవకాశముఎ ఉందని డబుబ్లఉ పోయాక బాదపడడం కంటే అవగామణతో వ్యవహరించి జాగ్రత్త పడాలని మరియు పాన్ కార్డు నంబరు అదార్‌నెంబరు అప్‌డేట పేరిట చేస్తున్న మోసాల గురించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి సైబర్ నేరగాళ్లమోసాల బారీన పడకుండా ఎలా అప్రమత్తంగా ఉండాలో వివరించిరు. తెలియని మొబల్ నెంబరు నుండి మీ ఈ బ్యాంకు అకౌంట్ లేదా యోనో అకౌంటు నుండి మీ బ్యాంకు అకౌంటునంబరు అదారనెంబరు అప్‌డెట్ చేసునేందుకు ఈ లింక్ క్లిక్ చేయండి అని సందేశాలు వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రత్యేక సంద ర్భాలను పండుగలను దృష్టిలో పెట్టుకుని ఫ్రీగిప్టు అంటూ మేసేజ్‌లు వచ్చినప్పుడు మోసపూరిత ఉద్యోగ ప్రకటనలు మొదలగు మేసేజ్‌లో ఉన్న బ్యాంకు ఖాతామీ వ్యక్తిగత సమాచారము బ్యాంకు ఖాతా నెంబరు పాస్‌వర్డు ఇతర పున్నితమైన సమాచారాన్ని పంచుకోవడం ద్వారా సేబర్ నేరగాళ్ల వాటిన సహాయంతో మీ బ్యాంకు ఖాతాలోని సొమ్మును మీకు తెలియకుండనే దొంగిలిస్తార న్నారు. తెలియని మొబల్ నెంబరు వచ్చే లింక్ క్లిక్ చ్యేవద్దన్నారు.ఎవరితోనూ మీ వ్యక్తిగత సమాచాన్ని పంచుకోవద్దన్నారు. అలాగే గైఊగుల్ నోటిఫికేషన ద్వారా వచ్చే క్యాష్ రివార్డులు స్కాచ్ కార్డ్‌లను నమ్మవద్దన్నారు. ఎవరైనా కాల్ చేసి మీకు లోన్ శాంక్షన్ అయింది లోన్ అమౌంటు నొందాలి అంటే కొన్ని రకాల ఫీజు చెల్లించాలి అంటే వారు మిమ్మల్ని మోసం చేస్తున్నట్లు గ్రమించాల న్నారు. సైబర్ నేరానాఈకి గురైన తరువాత బాదపడే



కంటే ముందు నుంచి పైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలనే ఉదేద్యంతో పైబర్ మోసాల గురించి హెచ్చరిస్తున్నామన్నారు. మీ వాట్స్ యాప్‌లకు తెలియని నంబరులద్వారా కాల్స్ మరియు మసేజ్ లు లింక్ వచ్చిన పుడు అప్రమతముతో వ్యవహరించాలన్నారు. మిమ్ముల్ని వాట్స యాప్ మేసేజ్ మరిము కాల్‌ద్వారా సంప్రదిస్తారు. పార్ట్‌టైం జాబ్ చేస్తారా; అని అడిగి వాళ్లలు పంపిన లింక్లఓ అకౌంటు క్రియేట్ చేయయిస్తారు. రిజస్టేషన్ కోసం నామమాత్రపే చార్జిలు అడుగుతారు అనంతరము మీ వ్యక్తిగత సమాచారము వారి వద్ద భద్రపరుచుకుని ఇతర నేరాలకు పాల్పడే అవకాశము ఉంటుందని జిల్లా యస్‌పి అదిరాజ్‌సింగ్ రాణా సూచించారు.

## కరప్షన్ కింగ్.. వచ్చేస్తున్నాడు..!

(మొదటి పేజీ తరువాయి ) : బఫర్ జోన్ మ్యాప్‌ను మార్చేసి ఇష్టారాజ్యంగా అనుమతులు మంజూరు చేసినట్లు సమాచారం. జిల్లా అధికారుల కళ్లు కప్పి బఫర్ జోన్‌లో ఎట్టకేలకు అనుమతి పొందడం జరిగినట్లు సమాచారం. అయితే జిల్లా అధికారులకు "కూడ" భారీ స్థాయిలో ఎమ్మిగనూరు మునిసిపాలిటీ నుండి బదిలీపై వెళ్లిన అధికారి ద్వారా ముడుపులు ముట్టచెప్పి అనుమతి పొందారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.తమకున్న పలుకుబడితో కొంత స్థలంలో అనుమతులు పొందిన రియల్ ఎస్టేట్ అక్రమార్కులు చెరువు స్థలాన్ని కొనుగోలు చేసి బఫర్ జోన్ నిబంధనలను భేఖాతర్ చేస్తున్నా పట్టించుకునే అధికారులు లేకపోవడం తీవ్ర ఆరోపణలకు దారితీస్తోంది.

**- అడ్డగోలుగా అనుమతులు ఇచ్చేశాడా..?**

బఫర్ జోన్‌లో బిల్డింగులు నిర్మాణం చేయడమే పెద్ద తప్పయితే..ఆయా భవనాలను గుర్తించి కూల్చివేయాల్సిన అధికారులే వారికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామ పంచాయతీ, మునిసిపల్ యాక్ట్ ప్రకారం వాగు, కాలువ లాంటి వాటికి పదిమీటర్ల వెడల్పుతో ఉంటే తొమ్మిది మీటర్ల దూరం తర్వాత మాత్రమే అనుమతివ్వాల్సి ఉంటుంది. ఒకవేళ 10మీటర్ల కంటే ఎక్కువ వెడెల్పు ఉంటే హద్దు దాటిన తర్వాత 30 మీటర్ల దూరం ఉంటేనే అనుమతివ్వాలి. చెరువులు, కుంటలకు 10 హెక్టార్లలోపు ఉంటే 9మీటర్ల వరకు బఫర్ జోన్‌గా నిర్ణయిస్తారు. 10 హెక్టార్ల కంటే ఎక్కువ ఉంటే 30 మీటర్ల దూరం తర్వాత మాత్రమే కట్టడాలకు అనుమతిస్తారు. చిన్న కాలువలకు మూడుమీటర్ల వరకు అనుమతివ్వకూడదు. పెద్ద స్థాయి నది పరివాహక ప్రాంతాల్ల ఎఫ్‌టీఎల్ నుంచి 50 నుంచి 100 మీటర్ల వరకు అనుమతివ్వకూడదు. కానీ ఎమ్మిగనూరు పట్టణ శివారులో ఉన్న బఫర్ జోన్ లో మాత్రం బదిలీపై వెళ్లిన టోపి (రాజా) నిబంధనలేమి పట్టించుకోకుండా భవనాల నిర్మాణాలకు యథేచ్ఛగా అనుమతులు మంజూరు చేశారన్న విమర్శలున్నాయి. ఆయా అనుమతులు మాటున సంబంధిత వ్యక్తులు నిర్మాణాలు చేపట్టి విక్రయించడం, లేదా ఎవరికైనా అద్దెలకు ఇచ్చుకుని అక్రమార్జన చేస్తున్నట్టుగా తెలుస్తోంది. గతంలో ఇక్కడ పనిచేసి, బదిలీ అయిన అధికారులు "కూడ" కొందరు ఆయా భవనాల నిర్మాణాలకు అనుమతులిచ్చారన్న వాదన వినిపిస్తోంది. దానికిగాను భారీగానే ముడుపులు అందుకున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. అలా ఒకరిని చూసి మరొకరు తమ బిల్డింగులను పెద్ద భవంతులుగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదన్న వాదన వినిపిస్తోంది. కాగా ఎవరైనా అధికారులు వచ్చినా వారికి ఎంతో కొంత ముడుపులు ముట్టజెప్పడంతో పాటు తమ దగ్గర గతంలో ఉన్న అధికారులు ఇచ్చిన అనుమతి పత్రాలను చూపుతుండంతో చేసేదేమి లేక అధికారులు వెనుదిరుగుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గతంలో అడ్డగోలుగా అనుమతులు మంజూరు చేసిన కరప్షన్ కింగ్ ను ఎమ్మిగనూరు మునిసిపాలిటీకి కాకుండా దూర ప్రాంతాలకు బదిలీ చేయాలని కోరుతున్నారు.

## మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి కృతజ్ఞతలు

**అవుకు, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని సంగపట్న గ్రామంలో ఆగష్టు 19న పిడుగుపడి గొ ర్రెలు చనిపోయిన విషయం తెలిసిందే. బుధవారం అవుకు ఇంచార్జ్ డాక్టర్ బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో చనిపోయిన గొ ర్రెలకు నష్టపరిహార పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనష్టపరిహారాన్ని అవుకు మండల టిడిపి అధ్యక్షులు ఐవి ఉగ్రసేనా రెడ్డి చేతుల మీదుగా గుడిసె వెంకటేశ్వర్లు, గుడిసె సుంకులమ్మలకు అందించారు. పాడిరైతులకు రూ.3,26,784లను బాధితులకు 40 రోజుల్లో పశుసంవర్ధకశాఖ అధికారులు గోవిందనాయక్, జిల్లా పశువైద్యాధికారి మారుతి సాకారం కృషితో ఈ మొత్తాన్ని బాధితులకు అందజేశారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ రాష్ట్ర రోడ్డు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పాడి రైతులను ఆదుకున్నందుకు నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ సిబ్బంది రాజేష్, మాలకొండయ్యలు పాల్గొన్నారు.

## గ్రామంలోని సమస్యల్ని పరిష్కరించే విధంగా చర్యలు చేపడతాం

**- బకాయిదారులకు నోటీసులు పంపిస్తాం**

**హోళగుంద, అక్టోబర్2, ప్రభాతవార్త:** గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలువాది రంగమ్మ, కార్యదర్శి రాజశేఖర్ గౌడ్‌లు అన్నారు. బుధవారం మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకుని ముందుగా ఆయన చిత్రపటాపికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ చలువాది రంగమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశం కోసం గాంధీజీ చేసిన సేవలను వారు కొనియాడారు. అలాగే గ్రామంలోని సీసీ రోడ్లు, డ్రైనేజీలు, నీటి సమస్యలు, శానిటేషన్, బుడగజంగాల కాలనీలో విద్యుత్ సమస్య, పాతబకాయిలు రాబడతామని ఆయన అన్నారు. గ్రామంలో ఫాగింగ్, ఫిల్టర్ బెడ్లలు క్లీనింగ్ చేపడుతున్నమన్నారు. గతంలో వారపు సంత మార్కెట్‌లో వేలం దక్కించుకున్న వారి నుండి బకాయిలు ఎందుకు రాబట్టడంలేదని వార్డు మెంబర్లు అధికారులను ప్రశ్నించారు. త్వరలోనే బకాయిలను వసూళ్లు చేస్తామని అధికారులు తెలిపారు. వర్షం కురిస్తే మార్కెట్‌లో దుర్వాసన వస్తుందని అలాగే మార్కెట్‌లో ఉన్న వారికి తాగునీరు అందించాలని, పాతబోరు కనెక్షన్ చేయించాలని ప్రజలు అడగడంతో వీటికి సమాధానం ఇస్తూ త్వరలోనే ఆ పనులు కూడా చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం మార్కెట్ వ్యాపారస్తులు, వార్డు మెంబర్లు ఎన్నిసార్లు సమస్యలను విన్నవించినా పట్టించుకోవడంలేదని పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌లతో వాగ్వివాదానికి దిగారు. అయితే గత ప్రభుత్వంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రాకపోవడంతో సమస్యలు పరిష్కరించలేకపోయామని అయితే ఈ ప్రభుత్వంలో ఆర్థిక సంఘం నిధులు ఉన్నాయని కొద్ది రోజుల్లోనే ఒక్కొక్క సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజపంపాన గౌడ్, టీడీపీ మండల కన్వీనర్ తిప్పయ్య డాక్టర్, సర్పంచ్ తనయుడు పంపాపతి, వైస్ ఎంపిపి భర్త హనుమప్ప, బీజేపీ మండల అధ్యక్షులు ప్రసాద్, జనసేన నాయకులు, సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసులు,గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**వెల్దుర్తి,అక్టోబర్2,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలో బుధవారం గాంధీజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వాడవాడలా ప్రభుత్వ ,ప్రైవేట్ కార్యాలయాల్లో,ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో సైతం గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ,వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై అశోక్,పట్టణంలోని మెయిన్‌బజార్‌లో ఉన్న గాంధీ,పొట్టిశ్రీరాముల విగ్రహాలకు ఏపి ఆర్యవైశ్య మహాసభ యువజనసంఘం జనరల్ సెక్రటరీ ఎ.క్రిష్ణకిరణ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యసంఘం నాయకులు సముద్రాల శ్రీరాములు,ఒంగోలు సాయి,సముద్రాల సురేష్,చాటకొండ మద్దయ్య,చాటకొండ సత్యమయ్య, చంటి, ఎ.కళ్యాణ్,కార్తీక్, గోల్డ్‌శేషు,మారుతి,అశోక్,సంతోష్,అమ్మవారిశాల శీను తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి, వీరభద్రుడు, బజారి,రామచంద్రనాయుడు,రాఘవేంద్రగౌడ్‌లతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండలంలోని రామళ్లకోట గ్రామంలో సర్పంచ్ నిర్మల,గ్రామనాయకులు మాధవస్వామి,నాయకులు శేషాలు,పంచాయతీ కార్యదర్శి వెంకటేష్‌నాయక్,సచివాలయం అధికారులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలతో నివాళి అర్పించారు.పట్టణంలోని శ్రీవిద్యానికేతన్,శ్రీ సత్యసాయి హైస్కూల్, శారదవిద్యానికేతన్, పద్మవిద వ్యికాస్ పాఠశాలలో నిర్వాహకులు జి.రమణాచలం, జి.హరినాథ్, రమణయాదవ్.గఫూర్,జలప్రతాప్,కాత్యాయినీ,బడేసాహెబ్‌లు ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతిపిత గాంధీజీ భరతమాత ముద్దుబిడ్డ అన్నారు.అహింస మార్గమున నడిచి జాతి,మత,కుల బేధమును రూపుమాపాడన్నారు.తెల్లదొరలను తరిమికొట్టి దేశస్వాతంత్ర్యంకై పాటుపడ్డాడన్నారు.అలాంటి మహనీయున్ని ప్రతిఒక్కరు గుర్తుచేసుకోవాలన్నారు.అదేవిధంగా లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ,సర్వే ్వయర్ హేమంత్‌రెడ్డి,ఆర్ఐ మస్తాన్,జూనియర్ అసిస్టెంట్ మేరి,విఆర్వోలు బి.వి.రమణారెడ్డి,యల్లక్రిష్ణ, మద్దిలేటిస్వామి, మౌలాలి,రాఘవేంద్రప్రసాద్,పద్మ,అయ్యన్న,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదలకు అన్నదానం

**వెల్దుర్తి,అక్టోబర్2,ప్రభాతవార్త :** పట్టణ సమీపంలోని నారాయణరెడ్డినగర్‌లో గుడిసెలు వేసుకొని జీవనం చేసు_న్న నిరుపేదలకు,పట్టణంలోని వృద్దులకు,అనాధలకు బుధవారం వెల్దుర్తికి చెందిన కీరి_శేషులు కొలిమి ఇబ్రహీం మనుమడు చిన్నారి షేక్.అర్‌హాన్,తన సోదరుడు అర్షద్, హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడుతో కలిసి అన్నదానం చేశారు.ఈ సందర్భంగా హరిసింహానాయుడు మాట్లాడుతూ చిన్నారి అర్‌హాన్(గాంధీ జయంతి) రోజున పుట్టడం ఎంతో సంతోషకర విషయమన్నారు.ఆయన అడుగుజాడల్లో నడుస్తూ తన పుట్టినరోజున తాను కేక్ కట్‌చేయను లేనివారికి అన్నదానం చేస్తాను అని తల్లితండ్రులకు చెప్పి ఈ అన్నదానం ఏర్పాటుచేయడం శుభపరిణామమన్నారు.ఈ చిన్నారి స్ఫూర్తితో సమాజంలో ప్రతి ఒక్కరు తమకు ఉన్నదాంట్లో కొంత ఇలా నిరుపేదలకు సహాయసహకారాలు అందించడం పుణ్యఫలమన్నారు.ఇలాంటి కార్యకలాపాల వల్ల వారి కుటుంబసభ్యులంతా సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవనం సాగిస్తారన్నారు.

## నందికొట్కూరు పరిధిలో పది మద్యం దుకాణాలు

**: సూపరింటెండెంట్ రాముడు**

**నందికొట్కూరుటౌన్, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక నూతన మద్యం పాలసీకి శ్రీకారం చుట్టింది. ఈ నూతన మద్యం పాలసీ విధానంలో దుకాణాలు దక్కించుకునేందుకు ఆ శాఖ అధ్వర్యంలో రూపొందించిన విధి విధానాలను బుధవారం నంద్యాల జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ రాముడు వివరించారు. ఈమేరకు నిర్వహించిన విలేకరుల సమావేశంలో సూపరింటెండెంట్ రాముడు మాట్లాడుతూ నందికొట్కూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మొత్తం పది మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో నాలుగు, నందికొట్కూరు మండలంలో రెండు, జూపాడుబంగ్లా మండలంలో ఒకటి, మిడుతూరు మండలంలో రెండు, పగిడ్యాల మండలంలో ఒక్క దుకాణానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ఈనెల 9వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, 11వ తేదీన నంద్యాలలోని వైయస్ఆర్ సెంటినరీ హాల్‌లో డ్రా తీస్తామన్నారు. అప్లికేషన్ ఫీజు ఒక్కో దుకాణానికి రూ.2లక్షలు ఉంటుందని, అదే విధంగా లైసెన్స్ ఫీజు రూ.55లక్షలు ఉటుందన్నారు. దుకాణాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 21 సంవత్సరములు పైబడి వయసు ఉండాలని, వివిధ నేరాల్లో ఎలాంటి శిక్షలు పడి ఉండకూడదన్నారు. దరఖాస్తుదారుడు చిరునామా కోసం ఆధార్‌కార్డు సమర్పించాలని, విధివిధానాల ప్రకారమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లోనూ, హైబ్రీడ్ విధానంలోనూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో సిఐ రామాంజనేయులు, ఎస్ఐ జఫ్రుల్లా పాల్గొన్నారు.

## మండలవ్యాప్తంగా గ్రామసభలు

**- పారిశుధ్య కార్మికులకు సన్మానం**

**గడివేముల, అక్టోబర్02, ప్రభాతవార్త;** గడివేముల మండలవ్యాప్తంగా బుధవారం అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. మండలకేంద్రమైన గడివేములలో గాంధీజయంతి సందర్భంగా గ్రామసభను గ్రామ పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయా గ్రామాల్లోని సమస్యలను తెలియజేశారు. అధికారులు మాట్లాడుతూ ప్రజలు తెలియజేసిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులను శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. వారికి మనమందరం రుణపడి ఉన్నామన్నారు. అలాగే గాంధీ జయంతి సందర్భంగా గాందీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు, గ్రామపంచాయతీ అదికారులు, సర్పంచులు, టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, దేశం నరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయ స్ఫూర్తితో స్వచ్ఛత హీ సేవ

**నంద్యాల టెక్కె, 02 అక్టోబర్, ప్రభాతవార్త:** మహాత్మగాంధీ ఆశయ స్ఫూర్తితోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశమంతటా స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలను చేపట్టిందని ఎంపీడీఓ సుగుణ శ్రీ పేర్కొన్నారు. నంద్యాల మండలంలోని ఎన్.కొత్తపల్లె, చాబోలు గ్రామంలో బుధవారం గాంధీ జయంతి, స్వచ్ఛత హీ సేవ ముగింపు కార్యక్రమాలను నిర్వహించారు. కొత్తపల్లె గ్రామ సర్పంచ్ చాకలి నారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముందుగా మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజలు కలిసికట్టుగా కృషి చేయాలని ముఖ్య అతిథులు పిలుపునిచ్చారు. అనంతరం గ్రీన్ అంబాసిడర్స్‌ను ఎంపీడీఓ సుగుణ శ్రీ, టీడీపీ నాయకులు తాతిరెడ్డి నాగేశ్వరరెడ్డిలు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గీతావాణి తదితరులు పాల్గొన్నారు. అలాగే చాబోలు గ్రామంలో సర్పంచ్ కడియం మౌనిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రత్యేకాధికారిగా ఏపీఓ శ్రీకళ పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామ పరిశుభ్రత, జాతీయ ఉపాధిహామీ పథకం వివరాలు, పనుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదరి ్శ నరేంద్ర, ఎంపీటీసీ చెన్నయ్య, కో-ఆప్షన్ సభ ్యడు అహ్మద్ హుస్సేన్, టీడీపీ నాయకులు ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలు ప్రారంభం

**గడివేముల, అక్టోబర్02, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని జెడ్పీహెచ్ఎస్ క్రీడా మైదానంలో జిల్లాస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలను బుధవారం గడివేముల ఎస్ఐ నాగార్జునరెడ్డి, మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి ప్రారంభించారు. ఎస్ఐ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల క్రీడాకారుల మధ్య స్నేహభావం మరింత పెరుగుతుందన్నారు. ఈ పోటీల్లో 35 జట్లు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశం నరేంద్రరెడ్డి, మాజీ సర్పంచ్ జమాల్‌బాషా, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## శరన్నవ రాత్రి ఉత్సవాలకు వేళాయె

**- గడివేముల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బి.మధుసూదనగుప్త**

**గడివేముల, అక్టోబర్02, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో వెలిసిన శ్రీ మత్ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారంనాడు స్థానిక అమ్మవారి శాలలో ఆర్యవైశ్య సోదరులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గడివేముల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బి.మధుసూదన్‌గుప్త మాట్లాడుతూ దసరా శరన్నవ రాత్రుల సందర్భంగా శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు తొమ్మిది రోజులు ప్రతిరోజూ వేర్వేరు అలంకరణలో వేర్వేరు రూపాల్లో దర్శనమిస్తారని ఆర్యవైశ్య సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. ఈ దసరా శరన్నవ రాత్రి ఉత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

**- దసరా శరన్నవ రాత్రులు అమ్మవారి శాలలో ఇలా జరగనున్నాయి...**

ఈనెల 3వ తేదీన గురువారంవాసవీ మాతగా, 4వ తేదీన మహాలక్ష్మిగా, 5వ తేదీన శ్రీ బాలత్రిపుర సుందరిదేవిగా, 6వ తేదీన శ్రీ గాయత్రీదేవిగా, 7వ తేదీన శ్రీ అన్నపూర్ణదేవిగా, 8వ తేదీన శ్రీలలితాదేవిగా, 9వ తదీన శ్రీ సరస్వతిదేవిగా, 10వ తేదీన శ్రీ దుర్గాదేవిగా, 11వ తేదీన మహిషాసురమర్దిని అలంకరణలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరిఅమ్మవారు దర్శనమిస్తారని ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలిపారు. 13వ తేదీన ఆదివారంనాడు వసంతోత్సవం గ్రామోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## మహాత్ముడు అందరికీ ఆదర్శం జిల్లా రెండో అదనపు జడ్జి

**- ఆదోని సబ్‌జైలులో గాంధీ జయంతి వేడుకలు**

**ఆదోనిలీగల్, అక్టోబర్02, ప్రభాతవార్త;** జాతిపిత మహాత్మాగాంధీ అందరికీ ఆదర్శమని జిల్లా రెండో అదనపు జడ్జి పి.జె.సుధ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం సబ్‌జైలులో జైలు పర్యవేక్షణాధికారి నజీర్‌అహ్మద్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా రెండో అదనపు జడ్జి పి.జె.సుధ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మాగాంధీజీ ఎన్నో పోరాటాలు చేసి బ్రిటీష్ వారిని దేశం నుంచి వెళ్లిపోయేలా చేశడన్నారు. దేశనికి స్వాతంత్ర్యం సిద్ధించేందుకు అహర్నిశలు శ్రమించిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. జైలులో శిక్ష అనుభవిస్తున్న ముద్దాయిలు అందరూ సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. సత్ప్రవర్తన కలిగిన ముద్దాయిలకు శిక్ష తగ్గుతుందన్నారు. గాంధీ జయంతి సందర్భంగా ఆటల పోటీల్లో గెలుపొందిన ముద్దాయిలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెండో అదనపు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కుమారి శ్రీవల్లి, కోర్టు సిబ్బంది, జైలు సిబ్బంది, లీగల్ అడ్వైజర్ ఆనంద్ పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటన నిరాశజనకం..

**:- సూపర్‌సిక్స్ పథకాల అమలుపై స్పష్టత ఇవ్వని చంద్రబాబు**

**:- పెన్షన్ల పంపిణీకి పరిమితమైన చంద్రబాబు**

**పత్తికొండ,అక్టోబరు 2,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పత్తికొండ పర్యటన నిరాశజనకంగా ఉందని,సూపర్‌సిక్స్ పథకాల అమలుపై చంద్రబాబు స్పష్టత ఇవ్వలేదని కేవలం పెన్షన్ల పంపిణీకి మాత్రమే పరిమితమయ్యారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య విమర్శించారు. బుధవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు పుచ్చకాయలమాడ పర్యటన అన్ని వర్గాల ప్రజలకు నిరాశ కలిగించిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా 800మంది పోలీసు బలగాలు,హెలికాప్టర్, ఉన్నతాధికారుల ఏర్పాట్ల పరిశీలన గ్రామంలో ఆడంబరం తప్ప ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ ్ధ,సాగు,తాగునీరు,పరిశ్రమల ఏర్పాటుపై ఏమాత్రం స్పష్టత ఇవ్వలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యేతో పాటు తెదేపా నాయకులు నియోజకవర్గ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంలో విఫలమయ్యారని కేవలం వారి స్వార్థ ప్రయోజనాల కోసం నామినేటెడ్ పదవులు సాధించుకునేందుకు ఆరాటపడ్డారన్నారు. చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోగా ప్రజా సమస్యలను గాలికి వదిలేశారన్నారు. తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారంపై ఎలాంటి నివేదికలు రాకున్నా రాజ్యాంగబద్ధ హోదాలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా ముందు బహిరంగంగా తిరుపతి లడ్డూ పశువుల కొవ్వుతో కల్తీ అయ్యిందని ప్రకటన చేయడం సిగ్గుచేటన్నారు. సిఎం చంద్రబాబు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంపదను సృష్టించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని హితవు పలికారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి డి రాజాసాహెబ్,పట్టణ కార్యదర్శి రామాంజనే యులు, తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్,జిల్లా సమితి సభ్యులు కారన్న,సురేంద్రకుమార్,పెద్ద ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా గ్రామసభలు

**పెద్దకడుబూరు,అక్టోబరు 2,ప్రభాతవార్త**

జాతిపిత మహాత్మగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని పీకలబెట్ట,గవిగట్టు,బాపులదొడ్డి,చిన్నకడుబూరు,నౌలెకల్,మేకడోన,కల్లుకుంట,చిన్నతుంబళం,బసలదొడ్డి, జాలవాడి,హెచ్ మురవని,హనుమాపురం,కంబదహాల్, దొడ్డిమేకల,గంగులపాడు,పెద్దకడుబూరు తదితర అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ముందుగా గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సభను ప్రారంభించారు. ఈ గ్రామసభలో ఆయా గ్రామాల్లో చేపట్టవలసిన ఉపాధి హామీ పనులు,సిసిరోడ్లు,పారిశుద్ధ్య పనులు తదితర వాటిపై సభ్యులు చరి ్చంచి ప్రజలకు అవసరమయ్యే పనులు తక్షణమే చేపట్టాలని గ్రామసభలో తీర్మాణం చేశారు. గ్రామసభలో తీర్మాణం చేసిన వాటిని జిల్లా ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఎంపిడిఓ జనార్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను సాధించాలి

**- లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ గోపీనాథ్**

**ఆదోనిటౌన్, అక్టోబర్02, ప్రభాతవార్త;** దేశానికి సేవలు అందించిన స్వాతంత్ర్య సమరయోధులైన జాతిపిత మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి అందరికీ ఆదర్శమని, వారి ఆశయాలను సాధించాలని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ గోపీనాథ్, ప్రసాదరావు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా చేపట్టారు. గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మాగాంధీజీ ఎన్నో పోరాటాలు చేసి బ్రిటీష్ వారిని దేశం నుంచి వెళ్లిపోయేలా చేశాడన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేందుకు అహర్నిశలు శ్రమించిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ప్రతియేటా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుల జయంతి వేడుకలను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ధర్మారెడ్డి, కార్యదర్శి శ్రీనాథ్‌గుప్త, విశేష సభ్యులు వనపారజు, ఓంప్రకాష్, శంకర్, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్ల విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక

**కొలిమిగుండ్ల, అక్టోబర్2, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని మోడల్ స్కూల్ విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి వెల్లడించారు. ఇటీవల జరిగిన బనగానపల్లె నియోజకవర్గ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అఫ్రిద్, వంశీవర్ధన్, హర్షవర్ధన్, అబ్దుల్లా, రవికుమార్, పార్థసారథిలు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులను పీడీ గంగాదేవి అభినందించారు. వీరు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికకావాలని ఆమె ఆకాంక్షించారు.

## గూడూరులో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**గూడూరు,అక్టోబర్ 2, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గూడూరులో బుధవారం భారత జాతీపితామహుడు మహాత్మగాంధీ 155వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ఉన ్న గాంధీ విగ్రహంకు నగర పంచాయితీ పాలక వర్గం సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఇక్కడి వచ్చిన పలువురు వక్తలు మహాత్మగాంధీ భారతదేశ సమగ్రతను కాపేడేందుకు చేసిన పోరాట పటిమలను గూర్చి గుర్తు చేశారు. గాంధీజీ చేసిన త్యాగాలను ఎన్నటికీ మరువలేమన్నారు. అందుకే ఆ మహాత్ముని జన్మదినంను అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా భారత పౌరులంతా జరుపుకోవడం ఎంతో హర్షింత తగ్గవిషయమన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు నగర పంచాయితీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు,వైఎస్ చైర్మన్ అస్లాం,కౌన్సిలర్లు ఖలీల్,నందకిశోర్,డ్రైవర్ మద్దిలేటి,వైకాపా నాయకులు పత్తిరంగడు,దండు శ్రీను,పాములశివ,సమీర్,రంగస్వామి,తేజ,రేవుల వెంకటేశ్వర్లు,సింగనగేరి శీల సుంకప్ప,సుధాకర్,రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## అహింసే ఆయుధంగా జాతిపిత పోరాటం

**- మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి**

**మిడుతూరు, అక్టోబర్02, ప్రభాతవార్త;** మిడుతూరు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, పంచాయతీ కార్యాలయాల్లో జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తుకు చేసుకుని కొనియాడారు. ఈ సందర్భంగా మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ మహాత్మాగాంధీ స్వాంత్ర్యం కోసం పోరాడి తన ప్రాణాలను అర్పించాడన్నారు. అహింస ఆయుధంగా దేశ ప్రజలను ముందుకు నడిపించి స్వాతంత్ర్య ఉద్యమం కోసం చైతన్యవంతుల్ని చేసి స్వాతంత్య్రం సాధించేందుకు అందరినీ ముందుండి నడిపించాడన్నారు. ఆయన ఆశయ సాధనాలను మనం పాటిస్తూ ప్రతిఒక్కరూ దేశాభివృద్ధికి తనవంతుగా కృషి చేయాలని కాతా రమేష్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయలక్ష్మమ్మ, సచివాలయ వెల్ఫేర్ అధికారి మధు, బక్కన్న, లక్ష్మినారాయణ, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రాజారెడ్డిని దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానించిన ఆర్యవైశ్యులు

**బనగానపల్లెరూరల్, అక్టోబర్2, ప్రభాతవార్త:** ఈనెల 3వ తేది నుంచి బనగానపల్లె పట్టణంలోని స్థానిక అమ్మవారిశాలలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరు శీనయ్య అధ్యక్షతన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేసి ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు. అనంతరం బీసీ రాజారెడ్డికి ఆర్యవైశ్య సంఘం తరుపున పూలమాలలువేసి శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేముల రామకృష్ణయ్య, వంకదార ప్రసాద్, కాసుల జంగంశెట్టి, ఎస్ఎస్ఎం, బలరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మగాంధీజీ జయంతి వేడుకలు

**కోడుమూరు,అక్టోబర్ 2, ప్రభాతవార్త :** నియోజకవర్గ కే ంద్రమైన కోడుమూరు పట్టణంలో బుధవారం భారత జాతీపితా మహాత్మగాంధీజీ 155వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక గాంధీ విగ్రహం దగ్గర జరిగిన వేడుకల్లో పట్టణంలోని చేనేత కార్మిక సంఘాలు,ఆర్యవైశ్యుల సంఘం సభ్యులు,ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య,సిపిఐ,సిపిఎం పార్టీకి చెందిన నాయకులు,కార్యకర్తలంతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సంఘాల ప్రతినిధులు గాంధీ విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం వారంతా దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా నేటి పాలక వర్గాల పాలనతో అన్ని కార్మిక రంగాలల్లో పురోగతి లేదని, నేటికి ఎక్కడ వేసిన గొంగళి అన్న చందాన పాలన సాగుతోందని విగ్రహం దగ్గర నిరసనలు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మద్యం పాలసీపై చూపే శ్రద్ధ మహిళాభివృద్ధిపై చూపడం లేదని ఏ.పి మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు దోని విజయభారతియాదవ్ ప్రభుత్వ పాలనపై పెదవిర్చారు. ఈ సందర్భంగా సమాఖ్య సభ్యులంతా మహిళల సమస్యలపై గాంధ్రీ విగ్రహానికి వినతి పత్రంను అందజేశారు.

## మీర్జాపురం గ్రామంలో మొక్కలు నాటిన అధికారులు

**కొలిమిగుండ్ల, అక్టోబర్2, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని మీర్జాపురం గ్రామంలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో ఉపాధి పనుల పై చరి ్చంచి తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ రాజబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణయ్య, గ్రామ టీడీపీ నాయకులు పోరెడ్డి చిన్నపురెడ్డి, పిక్కిలి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్ల మండలంలో గాంధీ జయంతి వేడుకలు

**కొలిమిగుండ్ల, అక్టోబర్2, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలో టీడీపీ కార్యాలయం నందు బుధవారం టీడీపీ ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి ఆధ్వర్యంలో మరియు కనకాద్రిపల్లె టీడీపీ నాయకుడు వి.ఆర్.లక్ష్మిరెడ్డి ఆధ్వర్యరంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ దేశ స్వాతంత్ర్యం కోసం సత్యం, అహింస అనే రెండు పదాలను ఆయుధాలుగా చేసుకుని మన దేశ పౌరులందరిని ఒక తాటి మీదకు తెచ్చి బ్రిటిష్ వారిని పారదోలిన గొప్ప నాయకుడు అన్నారు. నిస్వార్థ సేవకుడు, కారణజన్ముడు అయిన గాంధీ జయంతి సందర్భంగా ముక్తకంఠంతో అశ్రునివాళులర్పించారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వో ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుత్తా వెంకటమల్లారెడ్డి, పెద్దిరెడ్డి, సర్పంచ్ శివ, పుత్తా శివశంకర్‌రెడ్డి, కొలిమిగుండ్ల ఉపసర్పంచ్ నాగయ్య, తోట శివారెడ్డి, కొలిమిగుండ్ల టీడీపీ యువనాయకులు ఉలువల ప్రసాద్, లాయర్ దస్తగిరి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం

**పత్తికొండ,అక్టోబరు 2,ప్రభాతవార్త**

పట్టణంలోని సబ్ జైలులో సబ్ జైలు సూపరింటెండెంట్ చంద్రమోహన్ ఆద్వర్యంలో బుధవారం ఖైదీల సంక్షేమ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గాంధీజీ,లాల్‌బహుదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ చంద్రమోహన్ మాట్లాడుతూ మహానీయులను ఆదర్శంగా తీసుకుని ఖైదీలు బుద్ధిగా మెలగాలని సూచించారు. ఇంటి దగ్గర,పొలాల్లో జరిగే చిన్న చిన్న ఘర్షణలను పెద్దవి చేసుకోకుండ ముందు జాగ్రత్త తీసుకోవాలన్నారు. గ్రామాలలో గ్రామ స్వరాజ్యం కావాలని మహానేతలు ఎన్నో త్యాగాలు చేశారన్నారు. వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైలు సిబ్బంది సుధాకర్,రాజశేఖర్,శ్రీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మగాంధీ,లాల్‌బహుదూర్ శాస్త్రి సేవలు మరువలేనివి..!

**:- ఎస్‌టియు మండల అధ్యక్షుడు అశ్విన్‌కుమార్**

**ఆలూరు,అక్టోబరు 2,ప్రభాతవార్త :** జాతిపిత మహాత్మగాంధీజీ,లాల్‌బహుదూర్ శాస్త్రిలు చేసిన సేవలు మరువలేనివని ఎస్‌టియు మండల అధ్యక్షుడు అశ్విన్‌కుమార్ అన్నారు. బుధవారం ఆలూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల-1లో ఎస్‌టియు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు మరియు సుదీర్ఘకాలం దేశసేవలో పాల్గొన్న గాంధీజీ,లాల్‌బహుదూర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యం,అహింస అస్త్రాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన మహానీయుడు గాంధీజీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి,ఉరుకుందు, ఈరన్న, రవిశంకర్,నాగరాజు,గుండప్ప,మురళీధర్,సుధాకర్,కాలప్ప,రామకృష్ణ,నాగరాజు,ఎమ్మార్ ్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**బనగానపల్లె, అక్టోబర్2, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బనగానపల్లె అసెంబ్లీ కన్వీనర్ బి.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జావీద్ బిన్ మహమ్మద్ సోదరుడు ఖాలీద్ బిన్ మహమ్మద్ బుధవారం భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది.ముందుగా బి.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గాంధీజీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఖాలీద్ బిన్ మహమ్మద్ మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆశయాలు మెచ్చి భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో దేశం పురోభివృద్ధి చెందుతుందని, ప్రధాని వల్ల విదేశాల్లో భారతీయ పరపతి పెరిగిందని ఆయన పేర్కొన్నారు. కేంద్రం తీసుకున్న చర్యల వల్ల పారిశ్రామికవృద్ధి పరుగులు పెడుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు గాధంశెట్టి వేణుగోపాల్, దమ్మాల వెంకటసుబ్బయ్య, మండల అధ్యక్షులు సిద్దమోని యాదగిరి, మండల కార ్యదర్శి తిరుమలయ్య, జమీర్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బండిఆత్మకూరు ఎంపీడిఓకు ఉత్తమ సేవా పురష్కారం

**బండిఆత్మకూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త:**

మండలకేంద్రమైన బండిఆత్మకూరులో ఎంపీడిఓగా విధులు నిర్వహిస్తున్న ఎంపీడిఓ వాసుదేవ గుప్తా ఉత్తమ పురస్కాకరం అందుకున్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవా పురస్కారాన్ని రాష్ట్ర మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా కలెక్టరు రాజకుమారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. మండలంలోని అని ్న గ్రామాల్లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు ఈ అవార్డు లభించింది. ఈసందర్భంగా బండిఆత్మకూరు మండలంలోని అయాశాఖ అధికారులు సిబ్బంది, ప్రజాప్రతనిధులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

# వన్యప్రానుల అడవి మాంసం నిషేదంలో... అటవీశాఖ విఫలం...!?

**: స్మగ్లర్లు వేటగాళ్లతో వన్యప్రానులకు పొంచిఉన్న ప్రమాదం**

**: గ్రామీణ ప్రాంతాలలో కనిపించని వన్యప్రానుల అవగాహన కార్యక్రమాలు**

**: సిబ్బంది కొరత లేక వన్యప్రానులను సంరక్షణ చేయడంలో తప్పిదాల**

**ఆత్మకూరు, అక్టోబర్02, ప్రభాతవార్త:** వన్యప్రానుల అడవి మాంసం నిషేదించడంలో ఆశాఖ అధికారులు విఫలమైయ్యారని చెప్పవచ్చు. అడవికి సమీపంలోని గ్రామీణ ప్రాంతాలలో ఏదో ఒక గ్రామంలో అడవి మాంసం విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ నేపధ్యంలోనే నల్లమల అటవీ ప్రాంతంలోని ఆత్మకూరు వన్య ప్రాని అటవీ డివిజన్ పరిధిలో గత రెండు రోజుల క్రితం ఆత్మకూరు రేంజ్ కొత్తపల్లి మండలం సింగ రాజుపల్లె గ్రామంలో అడవి మాంసంను అటవీశాఖ అధికారులు స్వాదీనం చేసుకున్నారు. వన్యప్రాని డివిజన్ పరిధిలో ఆత్మకూరు, వెలుగోడు, నాగూలూటి, బైర్లూటి, శ్రీశైలం రేంజ్‌లలో అటవీ స్మగ్లర్లు వన్యప్రానుల వేటగాళ్లు మాంసం విక్ర యాలు ఎద్దెచ్చుగా కొనసాగిస్తున్నట్లు మరో సమాచారం. వన్యప్రానుల సంరక్షణ నల్లమల అటవీ ప్రాంతంలో గాలిలో దీపంలా మారిందని చెప్పవచ్చు. ప్రస్తుతం వన్యప్రానుల సంరక్షణ కోసం అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయాల నిధులను కేటాయించి వాటి సంరక్షణ కొనసాగించే విదంగా ప్రత్యేక శాఖను ఏర్పాటు చేశారు. అటవీ మాంసం విక్రయాలలో అటవీశాఖ ఉన్నతాధికారుల నిఘా విఫలమైందని చెప్పవచ్చు. గ్రామీణ ప్రాంతాలలో అటవీకి సమీపంలో నివాసం ఉంటున్న కొందరు వేటగాళ్ళు, స్మగ్లర్లు అటవీ ప్రాంతాలలో రాత్రివేళ సమయంలో వన్యప్రానులపై వేటకొనసాగిస్తున్నట్లు విశ్వసనీయమైన సమాచారం. 24గంటలు విధులు నిర్వహించాల్సిన అటవీశాఖ అధికారులు ఎందుకు వన్యప్రానులపై ఇంత నిర్లక్ష్యవ వహిస్తున్నారనే విషయం తెలియాల్సి ఉంది. పెద్దపులుల అభయారణ్యంలో... పట్టుతప్పుతున్న అటవీశాఖ అధికారుల పాలన... పెద్దపులుల అభయారణ్యంలో వన్యప్రానుల సంరక్షణపై అటవీశాఖ అధికారుల పాలన పట్టుతప్పుతుందని పర్యావరణ ప్రేమికులు వాపోతున్నారు. అడవికి సమీపంలోని గ్రామీణ ప్రాంతాలలో వన్యప్రానుల మాంసాన్ని విక్రయాలు జరుపుతే వేటగాళ్ళు, స్మగ్లర్లు ప్రజలను మోసం చేసే విదంగా విక్రయాలు కొనసాగిస్తున్నారని అన్నారు. అడవి మాంసం ఒక కిలో రూ.350 నుంచి రూ.800లు మారె ్కట్ ధర పలుకుతుందని పలువురు గ్రామీణ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. వివిద రకాల వన్యప్రానులను వేటాడి విక్రయాలు జరుపుతున్న వేటగాళ్లను అటవీశాఖ అధికారులు గుర్తించాల్సిన విషయం ఎంతైన ఉంది. ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలోని పెద్దపులుల అభయారణ్యంలో పట్టుతప్పుతున్న అటవీశాఖ అధికారుల పరిపాలనగా మారింది.



ఫైల్‌ఫోటో



పర్యావరణం, వన్యప్రానుల సంరక్షణపై గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు కల్పించడంలో విఫలం... రైతులు సాగు చేస్తున్న పంట పొలాలో వన్యప్రానులు జన సంచారంలోకి వచ్చి ఆయా పంట పొలాలో ఆవాసాలు చేసుకొని వన్యప్రానులు ఉన్నాయని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా మొక్కజొన్న పంటలో అధిక సంఖ్యలో అడవి పందులు ఇతర వన్యప్రానులు ఉంటున్నట్లు మరో సమాచారం. వన్యప్రానులకు ఎలాంటి హని జరగనివ్వకుండా బాధ్యతగా అటవీశాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉంది. ఏదైన గ్రామీణ ప్రాంతాలలో వన్యప్రానుల సంఘటన జరుగుతే తప్పా మిగతా రోజులలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కల్పించడంలో అటవీశాఖ అధికారులు విఫలమైయ్యారు. ఇప్పటికైన అటవీశాఖ అధికార యంత్రాంగం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వన్యప్రానులు పర్యావరణం అటవీశాక హక్కుల చట్టాలపై అవగాహన కల్పించి వేటగాళ్లు చేతులో మృత్ య ఘోష పడుతున్న సంరక్షణ చేసే విదంగా ఆశాఖ ముందుంటుందో లేదో వేచి చూద్దాం.

**ఈ విషయంపై ఆత్మకూరు రేంజర్ పట్టాబి ప్రభాతవార్తతో పోన్‌లో మాట్లాడుతూ...**



రేంజ్ పరిధిలో వన్యప్రానుల సంరక్షణపై ప్రతి రోజు సిబ్బందితో కలసి పెట్రోలింగ్ చేయ డం జరిగిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నామని చెప్పారు. మద్యం సేవించిన మత్తులో వన్యప్రానులపై దాడులు చేయడం జరుగుతుందని వివరించారు. అలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ముఖ్యంగా విదు ్యత్‌శాఖ అధికారులతో కలసి అటవీశాఖ సిబ్బంది ప్రతి రోజు పంట పొలాలో వన్యప్రానుల సంరక్షణపై ప్రత్యేక చొరవ తీసుకున్నామని ప్రభాతవార్తతో మాట్లాడారు.

## మహాత్ముని అడుగుజాడల్లో నడవాలి..

**:-కుల,మతాలకు అతీతంగా పోరాటం చేసిన మహనీయుడు..**

**:-ఘనంగా గాంధీజీ 155వ జయంతి వేడుకలు..**

**కోసిగి, అక్టోబరు 2, ప్రభాతవార్త :** మహాత్మగాంధీజి ఆశయాలను ఆయన ఆలోచనలను కొనసాగించాలని ముఖ్యంగా మహాత్ముని అడుగుజాడల్లో నడవాలని మేజరు గ్రామ సర్పంచ్ సంజిపోగుఅయ్యమ్మ అన్నారు.. బుధవారం స్థానిక మేజరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అయ్యమ్మ అధ్యక్షతన. కార్యదర్శి తిరుమలేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మహాత్మగాంధీ 155వ జయతి వేడుకలను జరుపుకున్నారు.. ముందుగా గాంధీజి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లలర్పించారు..ఈ సందర్బంగా సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ మాట్లాడుతూ శాంతియుతంగా భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీజీ ముఖ్యపాత్రపోషించారని తెలిపారు.. కుల, మత, ప్రాంతాల బేధం లేకుండా అన్ని వర్గాల వారిని కలుపుకుని పోరాటం చేసిన మహనీయుడన్నారు.. ముఖ్యంగా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు సంయుక్తంగా గ్రామాల అభివృద్ధి కోసం గాంధీజీ కన్న కలల సాకారం కోసం కృషి చేస్తూ పంచాయతీలను బలోపేతం చేసే విధంగా గ్రామస్థాయిలోనే ప్రజలకుస్వయం పరిపాలన చేరువ చేసారని చెప్పారు..నిధుల ద్వారా సంక్షేమ అభివృద్ధి పథకాలు అందరికి అందుతున్నాయన్నారు.. ప్రతి యువత గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని కోరారు.. అహింసా మార్గాన్ని ఎంచుకుని స్వాతంత్ర్యం కోసం ఎన్నో పోరాటాలు చేసారని గుర్తు చేసారు..అనంతరంమాజీ జెడ్‌పిటీసీ సభ్యులు జక్కనగేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామంలో అపరిశుభ్రత పేరుకుని పోయిందని, చెత్తను తొలగించేందుకు ప్రతివార్డులో తప్పనిసరిగా చెత్త కుండీలను ఏర్పాటు చేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి హరూన్ రశీద్, నాయకులు మాణిక్యరాజు, కూటమి నాయకులు ముత్తారెడ్డి, మాజీ జెడ్‌పిటీ తోవి రామకృష్ణ, వక్రాణి వెంకటేశ్వర్లు, నాడుగేని అయ్యన్న, జ్ఞానేష్,తాయన్న, హోళగుంద కోసిగయ్య, ఎరుకల లక్ష్మన్న, వార్డు సభ్యులు కురువ రాముడు, సంజిపోగు రాజేష్, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

**ఆదోని అర్బన్,అక్టోబరు 2,ప్రభాతవార్త**

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ కృషి చేస్తుందని పట్టణ గౌరవ అధ్యక్షులు రాజ్‌కుమార్ అన్నారు. బుధవారం యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆదోని పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ పార్కు నందు నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు నేటికీ పరిష్కారం కాకపోవడంతో రాష్ట్ర కమిటీ పిలుపునందుకుని ఈ నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టామన్నారు. ముఖ్యంగా మున్సిపల్ హైస్కూల్‌లో తగినంతమంది సబ్జెక్టు ఉపాధ్యాయులను నియమించాలని,పండిట్ పిఈటి పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని అలాగే మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న హెడ్మాస్టర్ పోస్టులను పదోన్నతుల ద్వారా వెంటనే భర్తీ చేయాలని,మున్సిపల్ ఉపాధ్యాయులలో అర్హులైన వారికి అర్బన్ ఎంఈఓగా పదోన్నతులు కల్పించాలని మున్సిపల్ టీచర్లకు జిపిఎఫ్ ఖాతాలను వెంటనే తెరిపించాలని మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు వెంటనే చేపట్టాలన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి వెంటనే మున్సిపల్,విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పై సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మహాత్మగాంధీ విగ్రహానికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున,గాదిలింగప్ప,రాజాహుస్సేన్,జీవిత, నాగేంద్ర, ఈరన్న,శ్రీనివాసులు, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలు మా ప్రభుత్వంతోనే సాధ్యం

**కోవెలకుంట్ల, అక్టోబర్ 2,ప్రభాతవార్త**

మహాత్మాగాందిజీ కళలు కన్న గ్రామ స్వరాజ్యం మా ప్రభుత్వంతోనే సాధ్యమని అయన అశయాలను ఆచరణలో పెడుతున్న ఏకైక ప్రభుత్వం మా కూటమి ప్రభుత్వమేనిన కోవెలలకుంట్ల పట్టణ యస్‌టీ నాయకుడు పెనుగొండ రాజశేఖరు అన్నారు. గాందిజీ జయంతిని పురస్కరించకుని పట్టణంలోని గాందినగరులో ఉన్న ప్రతిభ టైలరింగ్ అసోషియేషన్ అద్యక్షురాలు జులేఖాబి అద్వర్యంలో గాందిజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో తెలుగు దేశం పార్టి పట్టణ యస్‌టిల నాయకుడు పెనుగొండ రాజశేఖరు పాల్గొన్నారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం పంచాయితీ హక్కులను కాలరాసిందన్నారు అలాగే వాటికి వచ్చే నిదులను వేరోచోటకు మళ్లించింద న్నారు. దీనితో గ్రామాలో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అనే విదముగా అబివృద్ది జరుగక పంచాయితీలో మురిక విలయాండవము అనేదన్నారు. మాప్రభుత్వం అదికారములోకి వచ్చిన వెంటనే పంచాయితీలకు నిదులు మంజూరు చేశామన్నారు. ప్రస్తుము అన్ని పంచాయితీలో నిదులు ఉన్నాయని అలాగే సర్పంచుకు విలువను పెంచామన్నారు. కూటమి ప్రభుత్వంతోనే గాందిజీ కళలకు సహకారము లబిస్తుందని చెప్పారు. అలాగే అన్ని గ్రామ పంచాయితీలో సర్పంచు అద్వర్యంలో గ్రామ షబలు నిర్వహించి వాటిని కావల్సిన పనులకు తీర్మాణము చేశారు.ముఖ్యంగా కోవెలకుంట్ల గ్రామ పంచాయితీలో సర్పంచు మెట్ట సరళఉపసర్పంచు జిసిఅర్ సూర్యానారాయణరెడ్డి అద్వర్యంలోగ్రామ సభ నిర్వహించారు.అలాగేఅన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశలల్లో గాందిజీ సజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## మున్సిపల్ కమీషనర్‌పై చైర్మన్ ఆగ్రహం

**నందికొట్కూరు,అక్టోబర్ 2,ప్రభాతవార్త:** మున్సిపల్ కమీషనర్ బేబి జరిగే కార్యక్రమాలపై ఎలాంటి సమాచారం ఇవ్వడంలేదని చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి ఆరోపించారు. మహాత్మగాంధీ జయంతి వేడుకలకు చైర్మన్‌కు గాని కౌన్సిలర్లకు గాని కమీషనర్ సరి అయిన సమాచారం ఇవ్వకుండా కమీషనర్ అవమాన పరుస్తున్నారన్నారు. బుధవారం చైర్మన్ తన కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు గాంధీ విగ్రహం ఇచ్చిన దాతలకు కూడ సమాచారం ఇవ్వలేదని, అధికారులు రాజకీయం చేయడం సమంజసం కాదని చైర్మన్ తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ చాంద్‌బాష, టిడిపి నాయకులు చింతా సత్యనారాయణ, శ్రీనువాసులు పాల్గొన్నారు.

## మహత్మ గాంధీ సేవలు దేశానికే ఆదర్శం

**– మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా**

**ఆత్మకూరు, అక్టోబర్02,ప్రభాతవార్త:** మహత్మ గాంధీ జయంతి వేడుకల సందర్బంగా బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు గాంధీజీ చిత్రపటానికి, గాంధీ పార్కు సమీపంలో విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లులు అర్పించారు. ఈ సందర ంగా ఆమె మాట్లాడుతూ దేశం కోసం మహత్మగాంధీ సేవలు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. సత్యం, అహింస అస్త్రాలుగా చేసుకొని దేశానికి స్వాతంత్రం సాధించిన మహనీయుడని అన్నారు. ప్రతి సంవత్సరం 2వతేది మహత్మగాంధీ జయంతి వేడుకలను దేశవ్యాప్తంగా ఎంతో గొప్పగా కొనసాగిస్తారని అన్నారు. ఈ కార ్యక్రమంలో వార్డు కౌన్సిలరులు గౌస్‌లాజం, మిట్టకందాల మహ్బోతుల్లా, మీర్‌యూనుస్, మారుబోతుల విజయ్, ఏఈ ఓబులేసు, శాహీర్‌బాష, శానిటరి ఇన్‌స్పెక్టర్ జీవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జీవహింస మహపాపం

**ప్యాపిలి అక్టోబర్2(ప్రభాతవార్త):** జీవహింస చేయడం మహపాపమని శ్రీశరద విద్యాలయం పిరమిడ్ మాస్టర్ నీలి విజయభాను(బర్మా భాను) అన్నారు. అంతర్జాతీయ అహింస దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్యాపిలి పట్టణంలో బుధవారం శాఖహర ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ధ్యానమంటే శ్వాస మీద ధ్యాస అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని కోరారు. ధ్యానం చేస్తూ ఏ జీవిని కూడ చంపకూడదని, జీవహింస చేయడం మానుకోవాలని సూచించారు. అనంతరం గాంధీ జయంతిని పురస్కరించుకుని జాతిపిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం..

**– వరదల్లో సహాయక చర్యల్లో పాల్గొన్న కోసిగి పారిశుద్ధ్య కార్మికులు..**

**కోసిగి, అక్టోబరు 2, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అల్లాకల్లోలం చేసిన విజయవాడ, అమరావతి ప్రాంతాల్లో వచ్చిన వరదలకు సంబందించి కోసిగి పంచాయతీ కార్మికులుఅక్కడికి వెళ్లి వరద బాదితులకు సహాయక చర్యల్లో పాల్గొని వారికి సేవలను అందించిన నేపథ్యంలో బుధవారం కోసిగిపంచాయతీ కార్యాలయంలో అధికారులు, నాయకులు పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి వారి సేవలను కొనియాడారు.. మేజరు గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ అధ్యక్షతన జరిగిన గాంధీ జయంతి కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులైన ఈరన్న,దుబ్బోడు, నరసింహులు లను దుశ్శాలవలతో కప్పి, పూలమాలలతో సన్మానించారు..అమరావతి ప్రాంతంలో కోసిగి పంచాయతీ పేరును నిలబెట్టివారికి సహాయకచర్యల్లో పాల్గొని సేవలను అందించడం ఎంతో హర్షనీయమన్నారు..సీనియర్ నాయకులు మాణిక్యరాజు, ముత్తారెడ్డి,అయ్యన్న,జక్కనగేని వెంకటేశ్వర్లు, తోవిరామకృష్ణలు పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు..

## బోయ కవితను పరామర్శించిన వాల్మీకి బోయ సంఘం నాయకులు

**ఆదోని రూరల్,అక్టోబరు 2,ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం తరుపున ఆదోని ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నతుంబళం బాధితులు బోయ కవిత,నాయుడు మరియు కుటుంబ సభ్యులను ఏపి వాల్మీకి బోయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్,మండల కార్యదర్శి వీరాంజినేయులు బుదవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతుంబళం గ్రామంలో బోయ నాయుడు అనే యువకుడు పొట్టకూటి కోసం తనవంతుగా ఆటో నడుపుకుని జీవనం సాగిస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ బతుకుతున్నాడు. అయితే నాయుడు మీద నాయుడు అక్క బోయ కవిత మీద గంగాధర్,వీరేష్ మరికొందరు వ్యక్తులు తప్పతాగి విచక్షణరహితంగా చితకబాదడం భాదాకరమని అన్నారు. మహిళ అని చూడకుండ దాడి చేసి కడుపుమీద,ఒంటిమీద కొడుతూ చేయి విరగొట్టి నానా దుర్భాషలాడిన వారిని విడిచి ఎస్ఐ నిరంజన్‌రెడ్డి తిరిగి బోయ కవిత కుటుంబ సభ్యుల మీదనే కేసు పెట్టడం సబబు కాదన్నారు. జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి బోయ కవిత కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో ఏపి వాల్మీయి బోయ సంఘం తరుపున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి,పెద్దకడుబూరు మండల కార్యదర్శి చిన్న నరసప్ప,వాల్మీకి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ సిద్ధాంతాలను ప్రతిఒక్కరు గ్రహించాలి

**ఆదోని,అక్టోబరు 2,ప్రభాతవార్త**

మహాత్మ గాంధీజీ ఆచరించిన సిద్ధాంతాలు ఎంతగొప్పవో ప్రతిఒక్కరు గ్రహించాలని తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు అన్నారు. బుధవారం టిడిపి ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు 155వ గాంధీ జయంతి వేడుకలు తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమాపతినాయుడు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సత్యం,అహింస,సిద్ధాంతాల ద్వారా గుర్తింపు పొందారన్నారు. నేడు భారతదేశం మాత్రమే కాకుండ అంతర్జాతీయ అహింస దినోత్సవంగా ప్రపంచవ్యాప్తంగా ఆ మహాత్ముడి జయంతిని జరుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎద్దులబండి బోల్తా - వ్యవసాయ మహిళా కూలీ మృతి



**కొత్తపల్లి, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** ఎద్దులబండి బోల్తాపడి ఓ వ్యవసాయ మహిళా కూలి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని దుద్యాల సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దుద్యాల గ్రామానికి చెందిన ఓ రైతుకు 11 మంది కూలీలు పొలం పనులకు వెళ్లారు. పనులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఎద్దులబండిపై ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో పాత కరివేణ రస్తాలో భవనాశి వాగు దాటుతుండగా ప్రమాదవశాత్తు ఎద్దుల బండి అదుపుతప్పి బోల్తాపడింది. దాంతో షేక్ ముంతాజ్ (38) ఛాతిభాగంలో ఎద్దుల బండి కొమ్ము గట్టిగా ఒత్తుకొని తీవ్రంగా గాయపడ్డారు. ఆమెను వెంటనే స్థానికులు ఆత్మకూరులో ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా అక్కడికి చేరేలోపు మృతిచెందినట్లు అక్కడి వైద్యులు నిర్ధారించారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులున్నారు. ఈఘటనలో మరో నలుగురు మహిళా కూలీలకు స్వల్ప గాయాలు అయ్యాయి. మరికొద్దిసేపట్లో అమ్మ ఇంటికి వస్తుందని ఎదురుచుస్తున్న తన కుమారులకు అమ్మ ఇక రాదన్న వార్త వినగానే కన్నీరు మున్నీరయ్యారు.

## బనగానపల్లెలో ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు

**బనగానపల్లె, అక్టోబర్2, ప్రభాతవార్త:**



బనగానపల్లె పట్టణంలో బుధవారం భారత జాతిపిత మహాత్మ గాంధీ 155వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో కొత్తబస్టాండ్ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహానికి, ఎంపిడివో కార్యాలయంలో ప్రాంగణంలో డీఆర్‌డీఏ ఏపీవో అడ్డాకుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక గ్రంథాలయంలో జలాల్ బషీర్ ఆధ్వర్యంలో, స్థానిక పీఆర్‌టీయు కార్యాలయంలో పీఆర్‌టీయూ అధ్యక్షులు ముకుందారెడ్డి ఆధ్వర్యంలో, ఏపీటీఎఫ్ కార్యాలయంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవస్వామి అధ్యక్షతన గాంధీజీ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ కలలు కన్న స్వరాజ్యంలో అంతరిక్షాన్ని అందుకునే విద్య ఈ రోజు అందుబాటులో ఉన్న బదుగు, బలహీన వర్గాలకు చాలా దూరంలో ఉందని అందుకోసం ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాల్సిన అవసరం ఉందని అప్పుడే గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం సాకారమవుతుందని తెలిపారు. అంతకుముందు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గాధంశెట్టి వేణుగోపాల్, శ్రీరామ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వాసవి భవనంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం వాసవీ భవనం నుంచి గాంధీ చిత్రపటాన్ని ఊరేగిస్తు ఆస్థానం, పెట్రోల్‌బంకు, కొత్త పోలీస్‌స్టేషన్ మీదుగా కొత్తబస్టాండ్ ఎదురుగా ఉన్న మహాత్మ గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో పట్టణ ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా 155వ గాంధీ జయంతి వేడుకలు

**బండిఆత్మకూరు, అక్టోబర్ 2,ప్రభాతవార్త:** మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయం నందు జాతిపిత మహాత్మగాంధీ 155వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీజీ విగ్రహానికి మండల అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని వెంగల్‌రెడ్డి పేట, యర్రగుంట్ల, పార్నపల్లె, కడమలకాల్వ, బండిఆత్మకూరు, ఏ కోడూరు తదితర గ్రామ పంచాయితీ కార్యాలయాల వద్ద అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం గ్రామ సభలు నిర్వహించారు. కడమలకాల్వ, యర్రగుంట్ల, పార్నపల్లె గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులను శాలువలతో సత్కరించారు. ఈకార్య క్రమంలో సర్పంచ్ కాలురు శ్వేతకుమారి, పల్లె నాగమణి, సంధ్యారాణి, పంచాయితీ కార్యదర్శి వెంకటరాముడు, టిడిపి నాయకులు మద్దిగారి మదనభూపాల్, వెంగల్‌రెడ్డి పేట రామకృష్ణ, పల్లె సోమశేఖర్‌రెడ్డి, ఏఓ హనిఫ్, కిరణ్‌కుమార్, కాలూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఏదైనా సాధ్యం - ప్రిన్సిపాల్ ప్రవీణ

**హోళగుంద, అక్టోబర్2, ప్రభాతవార్త:**

విద్యతోనే ఏదైనా సాధ్యమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల అభివృద్ధి కోసం కళాశాలలో నిర్వహించేటటువంటి ప్రత్యేక కార్యక్రమాల పై తల్లిదండ్రులకు వివరించారు. రాబోయే రోజుల్లో వారి అభివృద్ధి కోసం కళాశాల నిర్వహించాల్సిన బాధ్యత అనేక అంశాలను సమావేశంలో చర్చించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ వంతుగా కళాశాల అధ్యాపకులకు అందుబాటులో ఉండి తమ పిల్లలకు మెరుగైన విద్య కోసం ప్రతిఒక్కరు సహకరించాలని వారు కోరారు.

## ఏపిసిసి జనరల్ సెక్రటరీని కలిసిన ఎన్ఎస్‌యుఐ నాయకులు

**ఆదోని రూరల్,అక్టోబరు 2,ప్రభాతవార్త**

జాతిపిత మహాత్మగాంధీ జయంతి సందర్భంగా కర్నూలులో జరిగిన బిజెపి ప్రభుత్వ నిరంకుశ పాలన అంతమై ప్రజాస్వామ్య పరిరక్షణ జరగాలని నిర్వహించిన కార్యక్రమంలో ఏపిసిసి జనరల్ సెక్రటరీ అంబటి రామకృష్ణ యాదవ్‌ను ఆదోని నుండి ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్లేకల్ నవీన్‌కుమార్,ఆదోని డివిజన్ అధ్యక్షుడు బాలు,కార్యదర్శి వంశీ తదితరులు బుధవారం కలిశారు.

## ఉపాధి పనులపై గ్రామసభలు

**తుగ్గలి,అక్టోబరు 2,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలి,గిరిగెట్ల,ఎద్దులదొడ్డి, పెండేకల్, రాంకొండ,రాంపల్లి, బొందిమడుగుల,శభాష్‌పురం గ్రామ పంచాయతీలతో పాటు మరిన్ని గ్రామ పంచాయతీలలో ఆయాగ్రామాల సర్పంచ్‌లు,పంచాయతీ సెక్రటరీలు,టెక్నికల్ అసిస్టెంట్ల ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా గ్రామసభలను నిర్వహించారు. రాంకొండ గ్రామ పంచాయతీలో గ్రామ సచివాలయం నందు సర్పంచ్ గౌరవ సలహాదారుడు పాటిల్ సుధాకర్‌రెడ్డి,టిడిపి నాయకుడు మాజీ సర్పంచ్ మసాల శీను,డాక్టర్ చంద్రల ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ముందుగా వారు మహాత్మగాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం గ్రామపెద్దల సమక్షంలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సభనుద్దేశించి టెక్నికల్ అసిస్టెంట్ జయరాముడు మాట్లాడుతూ ఉపాధి పనులు గుర్తింపునకు గ్రామ పంచాయతీలలో నిర్వహించే గ్రామసభలే కీలకమని అన్నారు. రానున్న 2025-26ఆర్థిక సంవత్సరంలో ఏఏ పనులు చేపట్టాలో సర్పంచ్,ఉపాధి ఏపిఓ,టెక్నికల్ అసిస్టెంట్,పంచాయతీ కార్యదర్శి ఈ సభలో పాల్గొని పనులను గుర్తించి గ్రామసభల ద్వారా తీర్మాణం చేసి ఆమోదించడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయిలో పూర్తిచేసిన ప్రణాళికను మండల పరిషత్,ఆ తర్వాత జిల్లా పరిషత్‌కు పంపిస్తారన్నారు. ఆమోదించిన పనులు ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. కావున గ్రామంలో నిర్వహించే పనులకు ప్రతిఒక్కరు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చాణిక్య,విద్యాకమిటీ మాజీ చైర్మన్ నాగరాజు,లోకేష్,నాగరాజు,మోహన్,అనిల్,అంకిత్‌తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మైపర్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**కర్నూలు విద్య, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని ఏకాంతగల మైపర్ ఫార్మసీ కళాశాల యందు ఘనంగా గాంధీ జయంతి వేడుకలు జరిగాయి. ఈకార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డా.జె రవికుమార్‌రెడ్డి పాల్గొని విద్యార్థులకు గాంధీ జీవితం గురించి ఆయన యొక్క సహనం, నిబద్ధత లక్షణాలను విద్యార్థులు అలవర్చుకున్నచో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని విద్యార్థులకు తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గాంధీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన యొక్క సహనంతో కూడిన జీవితాన్ని ప్రతిఒక్కరు ఆచరించవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆకాడమిక్ డీన్ డా.ఎం రాజ్‌కుమార్, అధ్యాపకులు ఆర్ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామసభ

**:- గ్రామసభలో మాట్లాడుతున్న ఏపిఓ మాధవ శంకర్**

**చిప్పగిరి,అక్టోబరు 2,ప్రభాతవార్త :** బంటనహాల్ పంచాయతీ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్ సుశీలమ్మ అధ్యక్షతన బుధవారం ఉపాధి హామీ చట్టం సామాజిక తనిఖీల ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. మొదటగా మహాత్మగాంధీ జయంతి సందర్భంగా మహాత్మగాంధీ చిత్రపటానికి సర్పంచ్ సుశీలమ్మ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలు గుర్తించి 2024-25ఉపాధి హామీ పనులు గుర్తించి సిసిరోడ్లు,డ్రైనేజీ బిటి రోడ్డు గ్రామసభలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామస్తులతో కలిసి తీర్మాణం చేశారు. అనంతరం సర్పంచ్ సుశీలమ్మ,ఏపిఓ మాధవ శంకర్‌లు మాట్లాడుతూ గత సంవత్సరంలో గ్రామంలో చేసినటువంటి పనులను గ్రామసభ ద్వారా ప్రజలకు వివరించారు. ఉపాధి హామీ చట్టంలో జాబ్‌కార్డు పొందిన ప్రతి కూలీకి 100రోజుల పని దినాలను ఉపయోగించుకోవడంతో పాటు పనిచేసేటప్పుడు హెల్త్ డిపార్ట్‌మెంట్ నుంచి ఇచ్చేటటువంటి ఫస్ట్‌ఎయిడ్ కిట్లను మేటీల దగ్గర ఉంచుకుని ఎమర్జెన్సీ పరిస్తితుల్లో ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమారుడు సురేష్, పంచాయతీ కార్యదర్శి ప్రమీల,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఖైదీలు బయటికి వెళ్ళాక సత్ప్రవర్తనతో మెలగాలి

**నందికొట్కూరు,అక్టోబర్ 2,ప్రభాతవార్త:** క్షణికావేశాలలో చేసిన నేరాలకు జైలుకు వచ్చిన ఖైదీలు బయటికి వెళ్ళాక సత్ప్రవర్తనతో మెలగాలని నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని తెలిపారు. బుధవారం స్థానిక సబ్‌జైలు నందు న్యాయ సలహాల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా జడ్జి ఖైదీలను ఏఏ కేసులలో వచ్చారు. మీ సమస్యలు చెప్పాలని అడిగి తెలుసుకొని వారికి సలహాలు సూచనలు చేశారు. అనంతరం మహాత్మగాంధీ 155వ జయంతి సంధర్భంగా జడ్జి మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైల్ సూపరిన్‌డెంట్ జనార్ధన్, వి.అరుణ్‌కుమార్, సబ్‌జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధేయ మార్గంలోనే ప్రతి ఒక్కరు నడవాలి

**పాములపాడు, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మ గాంధీ అనుసరించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని ఈఓఆర్డీ గంగాధర్, ఏపీఓ విమలమ్మలు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గాంధీజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్డాఉతూ దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన వారిలో గాంధీజీ పాత్ర ఎంతో ఉందన్నారు. అలాగే శాంతియుతంగా ఉద్యమాన్ని నడిపిన మహానీయుడు గాంధీ అని తెలిపారు. గాందేయమార్గంలోనే ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు.

## ఘనంగా మహాత్మగాంధీ జయంతి వేడుకలు

**చిప్పగిరి,అక్టోబరు 2,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చిప్పగిరిలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ సివి కొండయ్య ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలను చిప్పగిరి ఎంపిపి జూటూరు హేమలత భర్త జూటూరు మారయ్య,కార్యాలయ సిబ్బంది హాజరై మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సివి కొండయ్య మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మౌన పోరాటం చేసి స్వాతంత్ర్యం సాధించిన గొప్ప మహనీయుడు గాంధీజీ అని ఆయనను స్మరించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. అలాగే చిప్పగిరి గ్రామ పంచాయతీ సచివాలయంలో చిప్పగిరి భోగేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న మహాత్మగాంధీ విగ్రహం వద్ద సర్పంచ్ దాసరి గోవిందరాజులు అధ్యక్షతన కార్యదర్శి సురేంద్రనాథ్ ఆధ్వర్యంలో మహాత్మగాంధీ జయంతి వేడుకలను నిర్వహించి నివాళులర్పించారు.మాధవ శంకర్,అటెండర్ రమేష్,పులి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మగాంధీ సేవలు మరువలేనివి : విఆర్ఓ రెహమాన్

**తుగ్గలి,అక్టోబరు 2,ప్రభాతవార్త**

మహాత్మగాంధీ సేవలు మరువలేనివని తుగ్గలి విఆర్ఓ రెహమాన్ అన్నారు. మండల కేంద్రమైన తుగ్గలిలో తహశీల్దార్ కార్యాలయం నందు మహాత్మగాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా విఆర్ఓ రెహమాన్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు గుర్తించిన మహోన్నత వ్యక్తి మహాత్మగాంధీ అని,స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పాత్ర ఎన్నటికీ మరువలేనిదని ఆయన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏలు నాగేష్,హంపయ్య,అటెండర్ రంగనాయకులుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రపంచ మానవాళికి గాంధీజీ జీవితం ఆదర్శప్రాయం

**-ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి**

**కర్నూలు విద్య, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మగాంధీ జీవితం ప్రపంచ మానవాళికి ఆదర్శప్రాయమని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి పేర్కొన్నారు. గాంధీ 155వ జయంతి సందర ్భంగా ఎస్టీయు కర్నూలు జిల్లా శాఖ పక్షాన జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి, సీనియర్ నాయకులు ఎం శేఖర్, దేవదాసు, గోవింద్ నాయక్, సుబ్బరాయుడు, ఉశేన్‌మియా, నాగరాజు, మూర్తి, జావలి, బాలకృష్ణ, నారాయణ తదితరులతో కలిసి కలెక్టరు కార్యాలయం ముందు ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సత్యం మరియు అహింసా పాటించి బాబు జీవితం మొత్తం ప్రపపంచ మానవాళికి ఒక సందేశమని తెలిపారు. గాంధీజీ అంతరానితనం, నిరక్షరాస్యత, పారిశుద్ధ్యలోపం మరియు ఇతర సాంఘీక దురాచారాలను నిర్మూలించడానికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. మహిళా సాధికారత కోసం అవిశ్రాతంగా పోరాడారని బలహీనమైన మరియు అత్యంత బలహీనమైనవారిని బలోపేతం చేయడం చుట్టు గాంధీ ఆలోచనలు కేంద్రీకృతమై ఉండేవన్నారు. గాంధీజీ ఆలోచనలు ప్రపంచంలోనే అనేక గొప్పవ్యక్తులను ప్రభావితం చేశాయన్నారు. ఆయన అనుసరించిన మార్గంలో ప్రయాణించి సమాజస్థాపనకు కృషిచేయాలన్నారు.

# అహింసనే ఆయుధంగా.. స్వాతంత్ర్యం సంపాదించిన మహనీయుడు గాంధీజీ

**- రాష్ట్ర పరిశ్రములు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్**

**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** అహింసనే ఆయుధంగా మలుచుకుని స్వాతంత్రం సంపాదించిన మహనీయుడు మహాత్మగాంధీజీ అని రాష్ట్ర పరిశ్రములు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ కొనియాడారు. బుధవారం జాతిపిత మహాత్మగాంధీ 155వ జయంతిని పురష్కరించుకొని కలెక్టరేట్ వద్ద రాంభూపాల్ చౌదరి ఎడ్యుకేషనల్ సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మగాందీ విగ్రహానికి రాష్ట్ర పరిశ్రమల మంత్రి టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టరు పి రంజిత్‌బాషా, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్బంగా మంత్రి టీజీ మాట్లాడుతూ అహింసనే ఆయుధంగా తీసుకొని స్వరాజ్యం సాధించిన గాంధీజీని మనమంతా స్పూర్తిగా తీసుకోవాలన్నారు. మహాత్మ గాంధీ అడుగుజాడల్లో నడుస్తు వారి ఆశయసాధనకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను కూడ నిర్వహిస్తుందన్నారు. జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా మాట్లాడుతూ స్వరాజ్య సాధనకు అహింస అనే ఆయుధాన్ని వాడి ప్రపంచానికి దాని ప్రాధాన్యతను తెలిసేలా చేసి ధీశాలి మహాత్మగాంధీ అన్నారు. ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడని అందుకు ప్రజలు వారిని మహాత్ముడని, జాతిపిత అని గౌరవించడం జరుగుతుందన్నారు. సత్యం, అహింసలు, గాంధీ నమ్మె సిద్దాంతాలని సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు అన్నారు. అనంతరం మాంటిస్సోరి పాఠశాల కరస్పాండెంట్ కెఎం రాజశేఖర్ ఆధ్వర్యంలో మాంటిసో ్సరి విద్యార్థులు మహాత్మగాంధీజీ వేషధారణలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగారాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నగర మేయర్ బి వై రామయ్య, ఇంచార్జీ డిఆర్వో చిరంజీవి, జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, మున్సిపల్ కమిషనర్ ఎస్ రవీంద్రబాబు, కార్పొరేటర్ పద్మలత, మాంటిస్సోరీ స్కూల్ ఎండి కె రాజశేఖర్, కెవి సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత కెవి సుబ్బారెడ్డి, రాంభూపాల్ చౌదరి ఎడ్యుకేషన్ సొసైటి అధ్యక్షులు వై రామేశ్వర్‌రెడ్డి, వి సుమంత్ చౌదరి, మల్లిఖార్జున, సెక్రెటరీ ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు షేక్ పర్వీన్ జబీనా, జేమ్స్ ఈశ్వరరావు, సుంకులమ్మ, కర్నూలు నగర పాలక సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మా.. మన్నించవయ్యా

**: గాంధీ జయంతి రోజున యద్దేచ్ఛగా మాంసం విక్రయాలు**

**: పత్రికా ప్రకటనలకే పరిమితమైన జంతువధ**

**నంద్యాల, అక్టోబరు 2,ప్రభాతవార్తప్రతినిధి**

మనమందరము నేడు స్వేచ్ఛ వాయువులను ఇలా పీల్చుకుంటున్నామంటే అలాగే పరాయి పాలకుల కబంద హస్తాల చేతిలో నుండి మనందరికి విముక్తి కలిగిందంటే ఆ మహానుబావడు పడ్డ కష్టం పోరాటము వల్లనే నేడు ఇంత స్వేచ్ఛగాతిరుగు తున్నాము అలాంటి మహాత్ముని ఆత్మకు శాంతి కలుగాలంటే అయన అశయ సాదనలో ఒక్క రోజు జంతువధ లేకుండా ఉండాలి. దానికి అచరణలో పెట్టాల్సింది పాలించే వారు అలాగే రక్షణ శాఖ కాని అ పాలించే నాయకులు ఆచరణలు చేయడముతో కేవలము ప్రకటనలకే పరిమితము కావమడుతో మహాత్ముని జయంతి రోజూ కూడా నంద్యాల్లో యద్దేశ్చగాద జంతువధ జరిగిందని చెప్పారు. ఈయన పుట్టి రోజున ఒక్క రోజు మాత్రము జంతువధా మద్యం విక్రయాలు నిషేదము చేశారు. ఇది మన దేశ వ్యాప్తంగా కఠిన చర్యలతో చేపట్టుతారు అలాంటి పుట్టిన రోజున నందా ్యలలో యద్దేశ్చంగా మాంసం విక్రయాలుజరుగడము చర్చనీయాంసము. అక్టోబరు 2వ తేదిన ఎలాంటి జంతువధ జరుగ కూడదనిపత్రికా ప్రకటనతో పాటు మున్సుపల్ అదికారులు చాటింపు కూడా వేశారు. అందరూ గాందీ మహాత్ముని పూజించి స్వరించుకోవాలని చెప్పారు. అందులో బాగంగా దేశ వ్యాప్తంగా ఈ కఠిన నిర్ణయాలు అమలు చేశారు కాని ఒక్క నంద్యాల పట్టణంలో మాత్రమే మాంసం విక్రయాలు యదావిది జరిగాయి. దీనికి కారణము ఎవరు మున్సుపాల్ శాఖ నిర్లక్ష్యమా,. లేక మామూళ్ల మత్తులో ఉన్నారా? ఏమిటి విష సంస్కృతి ఎలా సాద్యమైంది గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఎంతో నిష్టతో మహాత్ముని జయంతి వేడుకలుచేపట్టారు. అంటే ఒక్కడ జంతువధ అనేది జరుగకుండా ఇక్కడి పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. కాని జిల్లా కేంద్రమైన నంద్యాల అది ఎందుకు సాద్యము కాలేదనే అరోపనలు వినిపిస్తున్నాయి.





# మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసేందుకు... పాలక వర్గం రగడ..!



**నందికొట్కూరు,అక్టోబర్ 02,ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మగాంధీ జయంతి రోజున ఆయన విగ్రహానికి దండ వేసేందుకు రెండుగా విడిపోయిన మున్సిపల్ పాలక వర్గం సభ్యులు దండ వేసేందుకు నేను ముందు అంటే నేను ముందు అంటు రగడ. బుధవారం మున్సిపల్ కార్యాయంలో జరిగిన మహాత్మ గాంధీ 155వ జయంతి వేడుకలకు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి దండ వేసేందుకు వెళ్ళగా రెండవ వార్డు కౌన్సిలర్ జాకీర్‌హుస్సేన్ దండ వేసేందుకు ముందుకు రావడంతో ఇరువురి మధ్య మాటల యుద్ధం జరిగి కొంత గంధరగోళ పరిస్థితి నెలకొంది. వెంటనే ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ఇరువురికి సర్ది చెప్పి సర్ధుబాటు చేయడంతో శాంతించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు దేశానికి స్వాతంత్రం తెచ్చేందుకు మహాత్మ గాంధీ చేసిన త్యాగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బేబి, మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్లా రబ్బాని, కౌన్సిలర్లు బాస్కర్‌రెడ్డి, టిడిపి నాయకులు చింతా సత్యనారాయణ, దేశెట్టి శ్రీనువాసులు, న్యాయవాది జాకీర్‌హుశ్శేన్, జనసేన నాయకులు రామిరెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో టిడిపి జిల్లా అధ్యక్షులు

**- వీరభద్రగౌడ్‌తో పాటు దర్శించుకున్న తిక్కారెడ్డి**

**- ఆశీర్వదించిన శ్రీమఠం పీఠాధిపతి**





**మంత్రాలయం,అక్టోబర్ 2,ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి బుధవారం మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయ బద్దంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం ఆలూరు టిడిపి ఇంఛార్జ్ వీరభద్రగౌడ్ పాటు శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల,పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట టిడిపి మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్, బిసిసెల్ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, విజయరామిరెడ్డి, వగరూరు అబ్దుల్, భరత్‌శెట్టి, వట్టెప్ప నరసింహులు తదితరులు ఉన్నారు.

# జాతిపిత మహాత్మ గాంధీజీ ఎందరికో సూర్తి

**- సిఐ శ్రీనివాసనాయక్**



**ఆలూరు, అక్టోబరు 2,ప్రభాతవార్త**

జాతిపిత మహాత్మ గాంధీజీ ఎందరికో సూర్తి అని ఆలూరు సిఐ శ్రీనివాసనాయక్,ఎస్ఐ వెంకట నరసింహులు అన్నారు. బుధవారం మహాత్మ గాంధీ 155వ జయంతి సందర్బంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జాతిపిత మహాత్మ గాంధీజీ అహింస మార్గంలో ఉద్యమించి బానిస సంకెళ్లు తెంచి బ్రిటీష్ పాలకుల నుంచి దేశానికి విముక్తి కలిగించిన మహాత్ముడి బోధనలు నేటికి అనుసరనీయం అన్నారు. ఆయన చెప్పిన మాటలు స్పూర్తిదాయకమని జాతిపిత చూపిన బాటను అనుసరిస్తూ దేశాన్ని ముందుకు తీసుకెళ్లడమే మన ముందున్న కర్తవ్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి ఫరుక్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వెంకటేశ్వర్లుకు ఘన సన్మానం

**: వడ్లరామాపురం గ్రామ పారిశుద్ధ్య కార్మికుడికి స్వచ్ఛతహి సేవ ఆవార్డు**

**ఆత్మకూరు,అక్టోబర్02,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన స్వచ్ఛత హి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మంత్రి ఎన్ఎండి. ఫరుక్, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజాకుమారి చేతుల మీదుగా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని వడ్లరామాపురం గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు సుగులూరి వెంకటేశ్వర్లుకు పూలమాల వేసి శాలువ, ప్రశంస పత్రం, ఆవార్డు అందించడం జరిగింది. బుదవారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికుడు వెంకటేశ్వర్లుకు జిల్లా అధికారుల ముందు ప్రత్యేక గౌరవం దక్కిందని హర్శం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రతిరోజు స్వచ్ఛత హీ కార్యక్రమాని నిర్వహిస్తూ చెత్తను ఎప్పటికప్పుడు పారద్రోలుతూ కార్మికుడిగా విధులు నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకోని రావాలనే ఆశయంతో పనిచేస్తున్నానని అన్నారు. మండల అధికారుల సహకారంతో గ్రామంలో పారిశుద్ధ్య పనులపై విధులు నిర్వహించి డ్రైనేజి కాల్వలు, చెత్త చేదారం, విద్యుత్ దీపాలు, మంచినీటి ట్యాంకుల శుభ్రత పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవడంతో జిల్లాలోనే అరుదైన గౌరవం దక్కిందన్నారు. జిల్లా కలెక్టర్ రాష్ట్ర మంత్రి చేతుల మీదుగా ఆవార్డు తీసుకున్నందుకు శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి మండల అధికారులకు, జిల్లా అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# మిడుతూరులో నవరాత్రి సంబరాలు ఆరంభం

**- మంచుకొండల్లో నవదుర్గలు**



**మిడుతూరు, అక్టోబర్02, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూరులో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నవరాత్రుల సంబరాలు మొదలవుతున్నట్లు దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ భూమా కృష్ణమోహన్ తెలిపారు. నేటి నుంచి దేవాలయంలో అమ్మవారు శరన్నవరాత్రులు పూర్తి అయ్యేంతవరకు ప్రతిరోజూ ఒక అలంకారంలో పూజింపబడుతుందన్నారు. అదేవిధంగా దేవాలయంలో ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని, మహిళలు, భక్తుఉ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని భూమా కృష్ణమోహన్ కోరారు. అదేవిధంగా ప్రతియేడాది లాగా ఈ యేడాది దేవాలయంలో నవదుర్గల ప్రతిమలను మహిళలు ఏర్పాటు చేశారు. మంచుకొండల్లో పార్వతీ పరమేశ్వరులు కొలువవగా, వారి చుట్టుపక్కల నవదుర్గల ప్రతిమల ఏర్పాటు భక్తులను విశేషంగా ఆకర్షిస్తుంది. లావణ్య, సరస్వతి, శ్రావణి, హర్షిత, ఉమాదేవి, సునంద, సరస్వతి, రామకృష్ణలతో పాటు పలువురు మహిళలు కొద్ది రోజులుగా నవదుర్గ ప్రతిమలను ఏర్పాటు చేయడానికి విశేషంగా కృషి చేశారు. ఈ కార్యక్రమంలో భూమా కృష్ణమోహన్, దొంతు కృష్ణమూర్తి, సత్యమయ్య, కటకం వెంకటేశ్వర్లు, రోశయ్య, దొంతు పరమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**మంత్రాలయం,అక్టోబర్ 2,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంరదమైన మంత్రాలయం లో జాతిపిత గాంధీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ముందుగా మ ంత్రాలయంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ అహింస అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమికొట్టిన సమరయోధుడు మహాత్మాగాంధీ అని కొనియయాడారు. ఈ కార్యక్రమంలో జిల్లావాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు భరద్వాజ్‌శెట్టి, బిసిసెల్ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, విజయరామి రెడ్డి, వగరూరు అబ్దుల్, వట్టెప్ప నరసింహులు, యోబు, నాగరాజు, స్వామిదాసు, రవి, లక్ష్మయ్య, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దలు అర్థం చేసుకోవాలి...

**- సీఐ సుబ్రహ్మణ్యం**

**మిడుతూరు, అక్టోబర్02, ప్రభాతవార్త;**

గ్రామపెద్దలతో పాటు కుటుంబ పెద్దలు కూడా తమతమ కుటుంబాల బాగోగులపై మంచి భవిష్యత్‌ను అలవాటు అయ్యేవిధంగా నడిపించాల్సిన అవసరం ఉందని నందికొట్కూరు సీఐ సుబ్రహ్మణ్యం చెప్పారు. మండలంలోని పీరుసాహెబ్‌పేట గ్రామంలో ప్రతి వీధిని సీఐ తన సిబ్బందితో కలియతిరిగి గ్రామ నడిబొడ్డున ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మేము మీ భవిష్యత్ కోసం రాత్రి, పగలు కష్టపడుతున్నామని, మేము చెప్పినప్పుడు అనుకూలంగా నడుచుకుంటామని హామీ ఇస్తూ అనంతరం క్షణికావేశానికి లోనై ఘర్షణల వైపు అడుగు వేయడం పద్ధతి కాదన్నారు. గ్రామంలో విద్యార్థులు, చదువుకున్న వారు, వాళ్ల భవిష్యత్ కోసం కష్టపడే రైతులు, వ్యవసాయ కూలీలు ఉన్నారని, కానీ ఒకరికొకరు కొట్టుకుంటే కేసులు, కోర్టులు ఆ తర్వాత జైలుపాలు కావాల్సి వస్తుందన్నారు. మీరంతా మంచి భవిష్యత్ కోసం తాపత్రయ పడుతున్నా, ఎవరో కొందరు రెచ్చగొట్టే చర్యలకు సమర్థిస్తే జీవితాలు కుటుంబాలు నాశనమవుతాయని చెప్పారు. గొడవలు ఎవరికీ ఇష్టం ఉండదని, కానీ వాటిని పెంచి పోషించే వారి మాటలు వినకుండా గ్రామపెద్దలు, కుటుంబ పెద్దలు, తమ వారి కోసం తమ వారి భవిష్యత్ కోసం గొడవలు పడే వారికి నచ్చజెప్పి శాంతియుత వాతావరణంలో జీవనం సాగించాలని సీఐ సూచించారు. లేదంటే గ్రామానికి, ప్రజలకు, భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాటుపడే వారి పట్ల చట్టం తన పని తాను చేసుకుపోతుందని సీఐ హెచ్చరించారు.



# మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని ఉత్సవాలకు ఆహ్వానించిన ఆర్యవైశ్యులు



**బనగానపల్లె, అక్టోబర్2, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని శ్రీ వాసవి కన ్యకాపరమేశ్వరి అమ్మవారి దసరా మహోత్సవాలల్లో పాల్గొనాలని బనగానపల్లె నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని ఆర్యవైశ్య సంఘం ఆహ్వానించింది. బుధవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గాధంశెట్టి వేణుగోపాల్, సెక్రటరీ శ్రీరామ సుబ్రహ్మణ్యం, మాజీ అధ్యక్షులు గుండా శ్రీనివాసులు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవికుమార్, నూకల వెంకటసుబ్బయ్య, నూకల విజేయుడు, చక్రపాణి, శివయ్య, జక్కా నాగరాజు, బింగిమల్ల హనుమాన్‌లు మాజీ ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువలతో సత్కరించి దసరా మహోత్సవాల ఆహ్వానపత్రికను అందజేశారు.

# ఉత్తమ గ్రామ సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి

**- మంత్రి ఫరూక్ చేతుల మీదుగా అవార్డు**



**బనగానపల్లె, అక్టోబర్2, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పాతపాడు గ్రామ సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి జిల్లాలో ఉత్తమ గ్రామ సర్పంచ్‌గా అవార్డు అందుకున్నారు. గాంధీ జయంతి వేడుకల సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రమైన నంద్యాలలో సెంటినరీ హాల్‌లో స్వచ్ఛతా హి సేవ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీశాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. పాతపాడు గ్రామ పంచాయతీలో గల పాతపాడు, జోలాపురం, మదాసుపల్లె, సాధుకొట్టం, యాగంటి గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు, పారిశుద్ధ్యం, సంక్షేమ పథకాల అమలులో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు ఆయనకు జిల్లా ఉత్తమ గ్రామ సర్పంచ్‌గా ఎంపికయ్యారు. ఉత్తమ గ్రామ సర్పంచ్‌గా బెడదల మహేశ్వరరెడ్డికి అవార్డు రావడం పట్ల బనగానపల్లె మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాతపాడు గ్రామ పంచాయతీలో గల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ తాను సర్పంచ్‌గా ఎన్నికైన నాటి నుంచి పాతపాడు గ్రామ పంచాయతీలో గల గ్రామాల అభివృద్ధికి, రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, మండల అధికారుల సహకారం ఎంతగానో ఉందన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**- ఎమ్మెల్యే పార్థసారథి**



**ఆదోని, అక్టోబరు 2,ప్రభాతవార్త :** పారిశుద్ధ్య కార్మికులు చేసేటువంటి పనులు వెలకట్టలేనివని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో జాతిపిత మహాత్మగాంధీ 155వ జయంతి సందర్బంగా పట్టణంలో మున్సిపల్ పరిధిలో పనిచేసేటువంటి పారిశుద్ధ్య కార్మికులకు కాళ్లు కడిగి కాళ్లు కడిగిన నీటిని తలపై చల్లుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు కాళ్లు కడిగి కాళ్లు కడిగిన నీటిని తలపై చల్లుకున్నందుకు నేనెంతో గర్విస్తున్నానని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు నరేంద్రమోడీ శిష్యునిగా నేను వారికి ఈ గౌరవాన్ని ఇవ్వడాన్ని చాలా ఇష్టపడతానని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథిలు 30మంది పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి వారికి ప్రశంసపత్రం అందచేశారు.

# జాతిపిత జననం జగతికే ఆదర్శం

**-నగకపాలక కమిషనర్ రవీంద్రబాబు**



**కర్నూలు మున్సిపల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** బ్రిటీష్ బానిసత్వం నుంచి స్వాతంత్ర్యం సాధించడంలో ముఖ్యభూమిక పోసించిన జాతిపిత మహాత్మగాంధీ జననం జగతికే ఆదర్శమని నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అన్నారు. బుధవారం స్వాతంత్ర్య సమరయోధులు మహాత్మగాంధీ, దేశ మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతులను పురస్కరించుకొని నగరపాలక కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో మేనేజరు చిన్నరాముడు, ఆర్ఓ జునైద్, కార్యదర్శి నాగరాజు, సూపరింటెండెంట్‌లు సుబ్బన్న, రమేష్ బాబు, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, వాజిద్ సిబ్బంది వీరకుమార్, సాధిక్, రాజు, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనతో ప్రజలకు ఒరిగిందేమి లేదు

**-పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి**



**వెల్దుర్తి, అక్టోబర్2, ప్రభాతవార్త :** ముఖ ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనతో పత్తికొండ ప్రజలకు ఒరిగిందేమి లేదని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. ఈ సందర్బంగా కర్నూలులోని తన స్వగృహంలో ఆమె బుధవారం మాట్లాడుతూ ముఖ్యమంత్రి పత్తికొండకు వస్తే తమ ప్రాంత అభివృద్ధిపై మాట్లాడతారని గంపెడాశతో ఎదురు చూసు ్తన్న ప్రజలకు తీవ్ర నిరాశ ఎదురైందనన్నారు. స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంలో విఫలమయ్యారన్నారు. హంద్రీనీవా దా ్వర నియోజకవర్గంలోని చెరువులను నింపేందుకు ప్రణాళిక హమీ ఇవ్వలేదని ఆరోపించారు. కేవలం ఒక గ్రామానికి పర్యటనను పరిమితం చేయడంలో అంతర్యం ఏమిటని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ప్రశ్నించారు. వంద రోజుల పాలనలో ప్రజలకు చేసిందేమి చెప్పుకోలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. కర్నూలు జిల్లాలో పత్తికొండ నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని నిరుద్యోగుల సమస్యను పరిష్కరించేందుకు సి ్కల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుచేయాలని కోరారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి దేశ ప్రజలు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల లడ్డుపై ఆరోపణలు చేయడం మంచిదికాదన్నారు. సుప్రీంకోర్టు సైతం ప్రభుత్వానికి అక్షింతలు వేసిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పాఠశాల విద్యార్థులకు, రైతులను, మహిళలను దగా చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తక్కువ ధరలకు మద్యం ఇస్తున్నట్లు ప్రకటించి మహిళలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు.

# టిజివి గ్రూప్స్ తరుపున ఉచితంగా దుర్గామాత విగ్రహాలు

**కరూ ్నలు హాస్పిటల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** దుర్గామాత ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ప్రతి సంవత ్సరం లాగే ఈసంవత ్సరం కూడ టిజివి సంస్థల తరుపున దుర్గామాత మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణి చేస్తున్నారు. ఈఏడాది రూ.5 లక్షల ఖర్చుపెట్టి 47 మట్టి విగ్రహాలు తయారు చేయించి అందిస్తున్నట్లు మంత్రి భరత్ తెలిపారు. విగ్రహాలకు సంబంధించిన కూపన్లను మంత్రి టీజీ భరత్ ఆయన కార్యాలయంలో నిర్వాహకులకు అందజేశారు. ఈసందర్బంగా మంత్రి టీజీ మాట్లాడుతూ ప్రతి సంవత ్సరం మాదిరిగానే ఈసంవత ్సరం కూడ మట్టి విగ్రహాలను ఉచితంగా అందజేసు ్తన్నట్లు తెలిపారు. వినాయకచవితి ఉత్సవాల్లగే దుర్గామాత ఉత్సవాలు కూడ కర్నూలులో వైభవంగా జరుపుకుంటామన్నారు. రాబోయే ఐదేళ్లు కర్నూలులో మట్టి వినాయకుని విగ్రహాలు మాత్రమే ప్రతిష్టించేలా ప్రజల్లో చైతన్యం తీసుకోస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో గడిచిన ఐదేళ్లల్లో విధ్వంసం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ప్రజలకు గొప్పవరం అన్నారు. దుర్గామాత ఆశీస్సులు సిఎం చంద్రబాబుపై ఉండాలని కోరుకుంటున్నట్లు మంత్రి చెపా ్పరు.

